


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక




సంపుటి: 5 సంచిక: 266, పేజీలు - 08
శనివారం, మార్చి 14, 2026 వెల: 5 రూ/.
హైదరాబాద్
ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక
HYDERABAD



# విడివిడిగా గ్రేటర్ ఎన్నికలు

## కార్పొరేషన్లలో పట్టు కోసం రేవంత్ మాస్టర్ ప్లాన్

(గౌటీ బాల సాయి తిలక్ - ప్రశ్న న్యూస్)

హైదరాబాద్ మహానగర పాలనలో కొత్త అధ్యాయం మొదలైంది. జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇప్పటికే అమలులోకి వచ్చింది. ముగ్గురు కమిషనర్ల నియామకం కూడా పూర్తి కావడంతో, ఇప్పుడు అందరి దృష్టి ఎన్నికల నిర్వహణపై పడింది. అయితే, మూడు కార్పొరేషన్లకు ఒకేసారి కాకుండా, ఒక్కో కార్పొరేషన్‌కు విడివిడిగా ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇలా చేయడానికి లోతైన రాజకీయ వ్యూహం ఉన్నట్లుగా చెబుతున్నారు.

### రాజకీయ శక్తి వికేంద్రీకరణ - వార్డుల పునర్విభజన

ప్రస్తుతం ఒక్కో మున్సిపల్ కార్పొరేషన్ లో వంద వార్డులు ఉన్నాయి. అయితే వాటిని మార్చాలనుకుంటున్నారు. వార్డుల సంఖ్యను పెంచడం ద్వారా ఏ ఒక్క రాజకీయ పార్టీకి ఏకపక్షంగా పట్టు చిక్కకుండా చేయాలన్నది సర్కార్ ఆలోచనగా చెబుతున్నారు. గ్రేటర్ పరిధిలోని బలమైన ఓటు బ్యాంకులను ముక్కలు చేయడం ద్వారా రాజకీయ శక్తిని వికేంద్రీకరించాలని చూస్తోంది. ఈ వార్డుల పునర్విభజన ఫలితాలే రాబోయే రోజుల్లో కొత్తగా ఏర్పడిన మూడు కార్పొరేషన్ల మేయర్ పీఠాలను ఎవరు అధిరోహించాలనేది నిర్ణయించేలా చేయాలనుకుంటున్నారు.

### కాంగ్రెస్ బలహీనతలే వ్యూహాలకు మూలమా?

మల్కాజ్‌గిరి వంటి కీలక ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి క్షేత్రస్థాయిలో ఇంకా పటిష్టమైన యంత్రాంగం సిద్ధం కాలేదు. అక్కడ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఇప్పటికీ బలంగా ఉండటం అధికార పార్టీకి కొంత ఆందోళన కలిగిస్తోంది. ఒకేసారి ఎన్నికలకు వెళ్తే ఎదురుదెబ్బ తగిలే ప్రమాదం ఉందని గ్రహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అనుకూలమైన చోట ముందుగా, ప్రతికూలత ఉన్న చోట నిదానంగా ఎన్నికలు నిర్వహించడం ద్వారా నష్ట నివారణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

### సైబరాబాద్ సెటిలర్ల ఓట్లు - గెలుపు గుర్రం ఎవరిది?

కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ వంటి చోట్ల ఆంధ్ర మూలాలున్న ఓటర్లు అధికంగా ఉండే ప్రాంతాల్లో రాజకీయ సమీకరణాలు ఎప్పుడూ భిన్నంగానే ఉంటాయి. ఈ ప్రాంతాల్లో గెలుపు ఏ పార్టీకైనా ప్రతిష్టాత్మకమే. అందుకే, తక్షణమే ఎన్నికలకు వెళ్లకుండా, అక్కడి ఓటర్లను ఆకట్టుకునేలా ప్రత్యేక అభివృద్ధి పథకాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. సైబరాబాద్ పరిధిలో మౌలిక వసతుల కల్పన ద్వారా వారి విశ్వాసాన్ని పొందాకే ఎన్నికల బరిలోకి దిగాలని ప్రభుత్వం భావిస్తోంది. ఎన్నికల వ్యూహంలో భాగంగానే సీఎం

2లో..

# అమ్మ బాటలో చిన్నమ్మ

- కొత్త పార్టీ పేరు, గుర్తును ప్రకటించిన వీకే శశికళ
- జయలలిత, ఎంజీఆర్ బాటలో నడుస్తానని ప్రకటన
- కొబ్బరి తోట ఐక్యతకు చిహ్నంగా పేర్కొన్న చిన్నమ్మ




**చెన్నై (ప్రశ్న న్యూస్)** దివంగత తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత స్నేహితురాలు, అన్నాడీఎంకే బహిష్కృత నాయకురాలు వీకే శశికళ తన పార్టీ పేరును శుక్రవారం ప్రకటించారు. 'ఆల్ ఇండియా పురచ్చి తలైవర్ మక్కల్ మున్నేట్ర కళగం' గా తెలిపారు. తన పార్టీ గుర్తుగా 'కొబ్బరి తోట' ప్రకటించిన శశికళ.. ఇది ఐక్యతకు చిహ్నమని తెలిపారు. అనుచరులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడిన చిన్నమ్మ తమ పార్టీ ఒక ఉమ్మడి కుటుంబంలా పనిచేస్తుందని వెల్లడించారు. ఎంజీఆర్, జయలలితల అనుచరురాలిగా ఈ పార్టీని పెట్టినట్టు శశికళ స్పష్టం చేశారు. ఈ పార్టీతో తనను తాను అనుసంధానించుకున్నానని, 'కొబ్బరి తోట' గుర్తును నిర్ణయించినట్టు తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల సమయంలో భావసారూప్యత కలిగిన పార్టీలతో పొత్తు పెట్టుకుంటామని ఆమె పేర్కొన్నారు. తమిళనాడులో త్వరలోనే శాసనసభ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈసారి డీఎంకే కూటమి, అన్నాడీఎంకే కూటమి, నటుడు విజయ్ పార్టీ తమిళగ వెట్ర కళగం (టీవీకే)లు బరిలో నిలవనున్నాయి. కొత్త పార్టీ పెడుతున్నట్టు ఫిబ్రవరి 24న రామనాథపురంలో శశికళ ప్రకటించిన విషయం

2లో..

# రాష్ట్రంలో భారీగా భూ కేటాయింపులు

## - పరిశ్రమలు, విద్యాలయాలకు పెద్దపీట



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జల జీవన్ మిషన్, పోలవరం ప్రాజెక్టు పనుల వేగవంతం, కడప స్టీల్ ప్లాంట్‌కు భూ కేటాయింపులు, గిరిజన రైతులకు సబ్సిడీలు, మహిళల కోసం హాస్టళ్లు వంటి అనేక ముఖ్యమైన ప్రతిపాదనలను ఆమోదించారు. సమావేశం అనంతరం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు కేబినెట్ నిర్ణయాలను వెల్లడించారు.

2లో..

# రేవంత్ రెడ్డి బినామీ అక్రమాల ఆరోపణలు

## - అమిత్ షాకు కేటీఆర్ లేఖ - సీబీఐ, ఈడీ విచారణకు డిమాండ్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన బినామీ కంపెనీలకు అడ్డగోలుగా కాంట్రాక్టులు కట్టబెడుతున్నారని, రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆరోపిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ఘాటైన లేఖ రాశారు. ముఖ్యంగా కేఎల్ఎస్ఆర్ ఇన్‌ఫ్రాటెక్ అనే కంపెనీ ముఖ్యమంత్రికి బినామీ సంస్థ అని, అది దివాలా తీసిన స్థితిలో ఉన్నప్పటికీ సుమారు రూ. 2,500 కోట్ల విలువైన భారీ కాంట్రాక్టులను దానికి అప్పగించారని కేటీఆర్ ఆరోపించారు. సాగునీరు, తాగునీరు, యంగ్ ఇండియా స్కూల్స్ , రోడ్డు నిర్మాణ పనుల్లో ఈ అక్రమాలు జరిగాయని ఆయన లేఖలో పేర్కొన్నారు.

### కేఎల్ఎస్ఆర్ కంపెనీ రేవంత్ రెడ్డి బినామీ - కేటీఆర్

ముఖ్యమంత్రి తన అధికారాన్ని అడ్డం పెట్టుకుని కేఎల్ఎస్ఆర్ కంపెనీపై ఉన్న కేసుల సాక్ష్యాధారాలను మాయం చేయిస్తున్నారని

2లో..




# తెలంగాణలో భారీ జీఎస్టీ స్కామ్

## - ఏకంగా రూ.84.15 కోట్ల కుంభకోణం




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో భారీ గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (జీఎస్టీ) కుంభకోణాన్ని తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ గుర్తించింది. ఏకంగా రూ.84.15 కోట్ల విలువైన ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) స్కామ్ జరిగినట్లు వాణిజ్య పన్నుల శాఖ అధికారుల విచారణలో వెల్లడైంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు,

2లో..

# ఏపీ హైకోర్టు జడ్జిగా జస్టిస్ లిసా గిల్ ప్రమాణస్వీకారం

## - హాజరైన హైకోర్టు న్యాయమూర్తులు, ఉన్నతాధికారులు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైకోర్టులోని మొదటి కోర్టు హాలులో ఉదయం 10.15 నిమిషాలకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ఆమెతో ప్రమాణం చేయించారు. పంజాబ్-హర్యానా ఉమ్మడి హైకోర్టు నుంచి బదిలీపై వచ్చిన జస్టిస్ లీసా గిల్ ప్రస్తుతం ఏపీ హైకోర్టులో రెండో అత్యున్నత స్థానంలో కొనసాగుతారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ఏప్రిల్ 24న పదవీ విరమణ చేయనున్నారు. సుప్రీంకోర్టు కొలీజియం తీసుకున్న నూతన విధానపరమైన నిర్ణయం ప్రకారం కాబోయే సీజే కోర్టు వ్యవహారాలపై ముందే అవగాహన పెంచుకోవడానికి వీలుగా రెండు నెలల ముందే బదిలీ అవ్వాల్సి ఉంటుంది. ఈ క్రమంలో జస్టిస్ ఠాకూర్ రిటైర్మెంట్ తర్వాత జస్టిస్ లీసా గిల్ ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపడతారు.

2లో..

# గ్యాస్ కొరత లేదు.. వదంతులు నమ్మొద్దు

## - మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో వంట గ్యాస్ సరఫరాపై కీలక వ్యాఖ్యలు చేసిన తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్రంలో ఎలాంటి వంట గ్యాస్ కొరత లేదని తేల్చి చెప్పారు. సచివాలయంలో సివిల్ సప్లై కమిషనర్, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, కలెక్టర్లతో మంత్రి ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో వంట గ్యాస్ కొరత అంటూ వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో గృహ వినియోగానికి అవసరమైన గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గ్యాస్ సిలిండర్ల బుకింగ్

2లో..

# మూసీ ప్రాజెక్టుకు బీజేపీ వ్యతిరేకం కాదు

## - పేదలను దెబ్బతీస్తే మాత్రం పోరాటమేనన్న బీజేపీ చీఫ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తమ పార్టీ వైఖరిని స్పష్టం చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. తాము మూసీ నది శుద్ధికి లేదా అభివృద్ధికి ఎప్పుడూ వ్యతిరేకం కాదని, కానీ అభివృద్ధి పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల

2లో..

# మార్కెట్లకు యుద్ధం సెగ

## - కుప్పకూలిన సూచీలు

2లో..



# పేదల జోలికి వెళితే మాకు మళ్లీ అధికారం రాదు

## - 'మూసీ ఇన్వైట్స్' కార్యక్రమంలో సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) పేదల జోలికి వెళితే మాకు మళ్లీ అధికారం వస్తుందా, అలాంటప్పుడు మేం పేదలకు అన్యాయం ఎందుకు చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పేదలకు మేం మంచి చేస్తే, తాము అధికారంలోకి రాలేమని ప్రతిపక్ష నాయకులకు భయం పట్టుకుందని విమర్శించారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మూసీ ఇన్వైట్స్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మూసీ అభివృద్ధిని బాధ్యతాయుతంగా చేపట్టాలని ప్రయత్నిస్తున్నామని అన్నారు. రెండేళ్లుగా అధికారులతో క్షుణ్ణంగా ప్రతి అంశం పరిశీలించాకే ముందడుగు వేస్తున్నామని తెలిపారు. వందేళ్ల క్రితం నిర్మించిన జలాశయాలు ఇప్పటికీ ప్రజల దాహార్తిని

2లో..



# వంటగ్యాస్ కొరత ఆందోళనలు

## - మరోసారి స్పందించిన కేంద్రం



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో దేశంలో వంట గ్యాస్ కొరత ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. మున్ముందు ధర మరింత పెరుగుతుందనే ఆందోళనతో గృహ వినియోగదారులు గ్యాస్‌ను కొనుగోలు చేయడానికి బారులు తీరుతున్నారు. అసలు, గ్యాస్ దొరుకుతుందా, లేదా అనే భయాలు కూడా ప్రజల్లో

2లో..

# రాష్ట్రంలో భారీగా భూ కేటాయింపులు

### భూ కేటాయింపులపై కీలక నిర్ణయాలు

రాయలసీమ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు దిశగా ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు పరిధిలోని పలు గ్రామాల్లో 424.45 ఎకరాల ప్రభుత్వ భూమిని జేఎస్‌డబ్ల్యూ స్టీల్ సంస్థకు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.21.30 కోట్ల చెల్లింపుపై ఈ భూమిని ఏపీఐఐసీకి బదలాయించనున్నారు. రెండేళ్లలో ప్లాంట్ ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. వీటితో పాటు కిమ్స్ ఆసుపత్రికి 2 ఎకరాలు, సంబంధిత ట్రస్టుకు 23 ఎకరాలు, తుళ్లూరు ఎడ్యుకేషన్ సొసైటీకి 3 ఎకరాలు పరిహారంగా కేటాయించారు. బాపట్ల జిల్లాలో లగ్జరీ రిసార్టుల కోసం ఏపీ టూరిజం అథారిటీకి 17 ఎకరాలు, చిత్తూరు జిల్లాలో పర్యాటక అభివృద్ధికి 20 ఎకరాలు, నెల్లూరులో ఈఎస్ఐసీ ఆసుపత్రి నిర్మాణానికి ఎకరం భూమిని కేటాయించారు. ముత్తుకూరులో సింగపూర్ కంపెనీ సీఎస్ఆర్ నిధులు రూ.20 కోట్లతో నిర్మించనున్న ఆసుపత్రి కోసం 86 సెంట్ల భూమిని నామమాత్రపు ధరకు ఇచ్చేందుకు నిర్ణయించారు.

### గిరిజన రైతులకు 100 శాతం సబ్సిడీ

దాత్రి ఆభా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్‌లో భాగంగా 8 గిరిజన జిల్లాల్లోని అటవీ హక్కు పత్రాలు (ఎఫ్ఆర్‌వి) ఉన్న రైతులకు ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. 'పర్ డ్రాప్ మోర్ క్రాప్' పథకం కింద డ్రిప్ ఇరిగేషన్‌పై 100 శాతం, స్ప్రింక్లర్లపై 90 శాతం సబ్సిడీని శాచురేషన్ పద్ధతిలో అందించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కొండ ప్రాంతాల్లో సాగు చేసే గిరిజనులకు నీటి వనరుల సమస్యను అధిగమించి, అధిక దిగుబడులు సాధించేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను 54 శాతానికి పెంచుకోవడం వల్లే ఇది సాధ్యమైందని మంత్రి వివరించారు.

### నీటి కాలుష్య నివారణ చట్టానికి ఆమోదం

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 'నీటి కాలుష్య నివారణ, నియంత్రణ సవరణ చట్టం-2024'ను రాష్ట్రంలోనూ అమలు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ కొత్త చట్టం ప్రకారం, చిన్న చిన్న ఉల్లంఘనలకు విధించే జైలు శిక్షలను తొలగించి, వాటి స్థానంలో జరిమానాలు మాత్రమే విధిస్తారు. ఈ చట్టాన్ని ఆమోదించడం ద్వారా రాష్ట్రంలోని కాలుష్య నగరాలకు 'నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం' కింద కేంద్రం నుంచి నిధులు పొందేందుకు, పరిశ్రమలపై ఫీజుల భారం తగ్గించుకునేందుకు వీలు కలుగుతుంది.

### ఉద్యోగినుల కోసం 'సఖీ నివాస్' హాస్టళ్లు

మిషన్ శక్తి పథకం కింద రాష్ట్రంలో ఉద్యోగాలు చేసే మహిళల కోసం 'సఖీ నివాస్' పేరుతో 30 వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లను ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. సురక్షితమైన వసతితో పాటు, చిన్న పిల్లలున్న తల్లుల సౌకర్యార్థం ఈ హాస్టళ్లలో క్రెష్ (శిశు సంరక్షణ కేంద్రం) సదుపాయాన్ని కూడా కల్పిస్తారు. ఉద్యోగినులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో హాస్టల్ నిర్వహణకు 8 మంది సిబ్బందిని అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియమిస్తారు.

### వ్యాపారులకు జీఎస్టీ ట్రైబ్యునల్స్

జీఎస్టీ సంబంధిత వివాదాల పరిష్కారాన్ని సులభతరం చేసేందుకు, వ్యాపారులకు సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం అన్ని అప్పీళ్లను విజయవాడలోనే విచారిస్తుండటంతో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీన్ని నివారించేందుకు విశాఖపట్నం, తిరుపతి, విజయవాడలలో మూడు అప్పిలేట్ ట్రైబ్యునల్ కార్యాలయాలను నోటిఫై చేసేందుకు కేబినెట్ ఆమోదించింది. దీనివల్ల కేసులు త్వరగా పరిష్కారమై రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం కూడా సకాలంలో అందుతుంది.

### జల జీవన్ మిషన్‌కు భారీగా నిధులు

ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన జల జీవన్ మిషన్ (జేజేఎమ్) పథకం గడువు ముగిసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వ చొరవతో కేంద్రం దానిని 2028 వరకు పొడిగించింది. ఈ నేపథ్యంలో, వివిధ పథకాల కింద నిధులు సమకూర్చుకుని రూ.9,355 కోట్ల విలువైన ఏడు భారీ ప్రాజెక్టులకు మంత్రివర్గం పరిపాలన ఆమోదం తెలిపింది. అలాగే, తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న 3000 నివాస ప్రాంతాలకు రూ.1,814.71 కోట్లతో తాగునీటి పనులు చేపట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టుల ద్వారా 76 మండలాల్లోని 65 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది.

### కొత్తగా కేంద్రీయ విద్యాలయాలు

రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఊతమిస్తూ మూడు కొత్త కేంద్రీయ విద్యాలయాల (కేవీ) ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం రాఘవాపురంలో 5 ఎకరాలు, ఏలూరు జిల్లా నూజివీడులో 7 ఎకరాలు, శ్రీకాకుళం జిల్లా పలాస మండలం పురుషోత్తపురంలో 5 ఎకరాల చొప్పున భూమిని కేంద్రీయ విద్యాలయ సంఘటన్‌కు కేటాయించారు. బదిలీలపై వచ్చే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలతో పాటు స్థానిక విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం దీని ముఖ్య ఉద్దేశం.

### పోలవరం పనుల వేగవంతానికి ఆమోదం

రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పనులను మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. కాంట్రాక్ట్ గడువు జూన్ 2027 వరకు ఉన్నప్పటికీ, పనులను త్వరగా పూర్తి చేసే లక్ష్యంతో మూడో గ్యాంట్రీ క్రేన్‌ను ఏర్పాటు చేసేందుకు అంగీకరించింది.

ప్రాజెక్టులో లైనింగ్ పనులతో పాటు, సుదీర్ఘకాలం పనులు నిలిచిపోవడం వల్ల దెబ్బతిన్న రాతి పొరల వద్ద భద్రతా చర్యలు చేపట్టనున్నారు. ఈ అదనపు పనుల కోసం ప్యాకేజీ-63ఏ కు రూ.23.47 కోట్లు, ప్యాకేజీ-64ఏ కు రూ.24.51 కోట్ల అదనపు వ్యయానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పార్థసారథి వివరించారు.

# గ్యాస్ కొరత లేదు.. వదంతులు నమ్మొద్దు

నిలిచిపోయిందంటూ వస్తున్న వార్తలను నమ్మి గ్యాస్ సరఫరాపై ఆందోళన పడాల్సిన అవసరం లేదని మంత్రి ఉత్తమ్ హామీ ఇచ్చారు. ప్రతి వంట గ్యాస్ వినియోగదారుడికి అవసరమైన గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కు పంపించి పక్కదారి తరలిస్తే కఠిన చర్యలు తీసుకోక తప్పదని ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. అక్రమంగా గ్యాస్ అమ్మకాలు జరగకుండా ఎప్పటికప్పుడు నిఘాను ముమ్మరం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. హాస్పిటల్స్, గవర్నమెంట్ హాస్టల్స్‌కు గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా సరఫరా చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు.గ్యాస్ వినియోగదారులకు ఏదైనా అసౌకర్యం కలిగిస్తే ఎవరినీ వదిలిపెట్టేది లేదని మంత్రి తెలిపారు.

రూల్స్ అతిక్రమిస్తే గ్యాస్ ఏజెన్సీలపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు వెల్లడించారు. నిత్యవసరాల సరఫరాలో పారదర్శకత ఉండాలని వినియోగదారులకు ఇబ్బంది లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంతో పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయంగా ముడి చమురు సరఫరాలో తీవ్ర అంతరాయం కలిగింది. దీంతో ఇప్పటికే దేశవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ సిలింజర్ల కొరత వినియోగదారులను తీవ్ర భయాందోళనకు గురిచేస్తోంది.

ఇప్పటికే దేశంలోని నగరాల్లో హోటళ్లు, రెస్టారెంట్లు మూతపడ్డాయి. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరాను ప్రభుత్వం నిలిపివేయగా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల సరఫరా మాత్రం జరుగుతోంది.అయినప్పటికీ జనం తీవ్ర ఆందోళనకు గురవుతున్న వినియోగదారులు ముందస్తు బుకింగ్‌ల కోసం ఎగబడుతున్నారు. ఈ నేపథ్యంలోనే గ్యాస్ బుకింగ్ సిస్టమ్ క్రాష్ అయింది. ఈ క్రమంలోనే యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరులో గ్యాస్ గోడౌన్ ముందు జనం క్యూ లైన్లలో నిలుచున్నారు. శుక్రవారం రోజున తెల్లవారుజామున 5 గంటల నుంచే ఖాళీ సిలిండర్లతో వంటగ్యాస్ కోసం బారులు తీరారు. 3 రోజుల క్రితం గ్యాస్ బుక్ చేసుకున్నా ఇప్పటికీ డెలివరీ కాలేదని చెబుతున్నారు.

# పేదల జోలికి వెళితే మాకు మళ్లీ అధికారం రాదు

తీరుస్తున్నాయని పేర్కొన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ వంటి ప్రాజెక్టులకు కొంతమంది అడ్డుపడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.మూసీ, ఈసా సంగమ స్థానం లంగర్ హౌస్ వద్ద బాపూఘాట్‌ను పర్యాటక కేంద్రంగా చేస్తామని అన్నారు. మూసీ, గోదావరి జలాలతో ప్రజల దాహార్తిని తీర్చే ప్రయత్నం చేస్తామని అన్నారు. ఘనమైన చరిత్ర కలిగిన మూసీ చరిత్ర కాలగర్భంలో కలిసిపోతే ఎలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే ప్రాజెక్టులు ఎవరికీ వ్యతిరేకం కాదని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రాజెక్టులను అడ్డుకోవద్దని కోరారు. పాతబస్తీలో మెట్రో, రోడ్ల విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. హైదరాబాద్ నగరంలో చెరువులను పునరుద్ధరిస్తున్నామని, ప్రజలు కూడా తమను స్వాగతిస్తున్నారని తెలిపారు. మూసీ అభివృద్ధిని అడ్డుకుంటున్న వారు ఇప్పుడు అదే కాలువ పక్కన నివసించగలుగుతారా అని ప్రశ్నించారు. అలాంటి వారికి కంటైనర్‌లు ఇస్తానని, నివసించాలని సవాల్ చేశారు.మూసీ ప్రక్షాళన చేయకపోతే నల్గొండ తీవ్రంగా దెబ్బతింటుందని, భవిష్యత్తు తరాలు కోలుకోలేని విధంగా నష్టపోతాయని అన్నారు. అన్నింటిని పరిగణనలోకి తీసుకుని మూసీ ప్రాజెక్టుపై ముందుకు వెళుతున్నామని అన్నారు. శుక్రాచార్యుడు, ఆయన శిష్యులు నిత్యం యజ్ఞాలను భగ్నం చేసేవారని, కానీ దేవుళ్లు ఆ యజ్ఞాలను ఆపకుండా కొనసాగించారని అన్నారు. ప్రజల మంచి కోసం ప్రాజెక్టులపై తాము కూడా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. తాను హిందువునని, కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతానని తెలిపారు. వేరే మతాలను కూడా గౌరవిస్తానని అన్నారు. హైదరాబాద్ నగరం కాంక్రీట్ జంగిల్‌లా మారిపోయిందని ముఖ్యమంత్రి అన్నారు. తన ఇంట్లో 1,300 ఫీట్లు వేస్తే కానీ బోరులో నీళ్లు రాలేదని చెప్పారు. అండర్ గ్రౌండ్ వాటర్ పడిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

మూసీ పరివాహక ప్రాంతంలో 10 వేల కుటుంబాలు ఉన్నాయని, ప్రక్షాళన నేపథ్యంలో ఒక్కో కుటుంబానికి ఎంత ఇద్దామో ప్రతిపక్షాలు చెప్పాలని సూచించారు. బాధిత కుటుంబాలకు ఇప్పటికే రూ.10 వేల బెడ్రూంలు ఇచ్చామని తెలిపారు.పేద ప్రజలతో తాను శత్రుత్వం ఎందుకు పెంచుకుంటానని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. వారితో కంటతడి పెట్టించాల్సిన అవసరం తనకేమిటని అన్నారు. పేదలకు మంచి చేస్తేనే మళ్లీ అధికారంలోకి వస్తామనే విషయం తనకు తెలుసని అన్నారు. దుబాయ్ కంటే హైదరాబాద్ సురక్షితమైన ప్రాంతమని ఆయన అన్నారు. ప్రస్తుతం సోషల్ మీడియా అబద్ధాల వేదిక అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. గాంధీ సరోవర్‌కు రూ.200 కోట్లు కేటాయిస్తుంటే రూ.5 వేల కోట్లు అని ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు గొప్ప గొప్ప చదువులు చదువుకోవచ్చు, నేను ప్రభుత్వ కాలేజీలో చదువుకోవచ్చు, కానీ అన్నీ నేర్చుకుంటున్నానని ముఖ్యమంత్రి అన్నారు.అయినా అభివృద్ధి వద్దని మీరంతా చెబితే ఆపేస్తానని ముఖ్యమంత్రి అన్నారు. మీకు అవసరం లేని అభివృద్ధి నాకెందుకని ప్రశ్నించారు. తాను మంచికి ప్రతినిధిగా కావాలనుకుంటున్నానని అన్నారు. తెలంగాణకు రెండో ముఖ్యమంత్రి అయ్యే అవకాశం తనకు వచ్చిందని, రెండు మంచి పనులు చేయాలనే ఆలోచనతో ఉన్నానని అన్నారు. గాంధీని చంపిన వాళ్లు కూడా ఈరోజు నీతులు చెబుతున్నారని ఎద్దేవా చేశారు.

# మూసీ ప్రాజెక్టుకు బీజేపీ వ్యతిరేకం కాదు

ఇళ్లను కూల్చడాన్ని మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన విమర్శలకు కౌంటర్‌గా మాట్లాడిన ఆయన, మూసీ నది హైదరాబాద్ నుంచి కృష్ణానదిలో కలిసే వరకు పరిశుభ్రంగా ఉండాలని బీజేపీ కోరుకుంటోందని తెలిపారు. అయితే, 'గాంధీ సరోవర్' వంటి ప్రాజెక్టుల కోసం మధుబన్ పార్క్, విష్ణేశ్వర్ కాలనీ వంటి ప్రాంతాల్లో చట్టబద్ధంగా నిర్మించుకున్న ఇళ్లను కూల్చడం అంగీకారయోగ్యం కాదని, ఇళ్లకు నష్టం కలగకుండానే నదిని శుద్ధి చేయవచ్చని ఆయన సూచించారు.గుజరాత్‌లోని సబర్మతి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును ఉదాహరణగా తీసుకునే వారు, అక్కడ నరేంద్ర మోదీ అనుసరించిన విధానాలను గమనించాలని రాంచందర్ రావు హితవు పలికారు. అక్కడ సుమారు 4 వేల కుటుంబాలకు ముందుగా పునరావాసం కల్పించి, ప్రత్యామ్నాయ గృహాలు ఇచ్చిన తర్వాతే ప్రాజెక్టు పనులు చేపట్టారని గుర్తుచేశారు. ప్రజల జీవితాలను దెబ్బతీయకుండా చేసేదే నిజమైన అభివృద్ధి అని అన్నారు. గాంధీ విగ్రహాన్ని ఎంత ఎత్తులో నిర్మించినా తమకు అభ్యంతరం లేదని, కానీ పేదల జీవనాధారాన్ని దెబ్బతీస్తే మాత్రం పోరాటం తప్పదని హెచ్చరించారు.మరోవైపు, దేశంలో ఇంధన కొరతపై కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ఆయన బాధ్యతారాహిత్యంగా అభివర్ణించారు. అంతర్జాతీయంగా యుద్ధ ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్ ఇప్పటికే సంబంధిత దేశాలతో మాట్లాడి చమురు సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారని తెలిపారు. భారతదేశం కేవలం ఒక ప్రాంతంపైనే ఆధారపడదని, 40 శాతం ముడి చమురు ఇతర దేశాల నుంచి వస్తుందని చెప్పారు. రవాణాలో స్వల్ప ఆలస్యాలు ఉండొచ్చని, కానీ గ్యాస్, పెట్రోల్ కొరత మాత్రం ఉండదని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే హామీ ఇచ్చిందని, ప్రజల్లో అనవసర భయాందోళనలు సృష్టించడం సరికాదని ఆయన పేర్కొన్నారు.

# మార్కెట్లకు యుద్ధం సెగ- కుప్పకూలిన సూచీలు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు భారత స్టాక్ మార్కెట్లను కుదిపేశాయి. అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధం మరింత తీవ్రరూపు దాల్చుతుందన్న భయాలతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు తెగబడ్డారు. దీంతో శుక్రవారం ట్రేడింగ్‌లో సూచీలు భారీ నష్టాలతో ముగిశాయి. సెన్సెక్స్ ఏకంగా 1,470.50 పాయింట్లు పతనమై 74,563.92 వద్ద స్థిరపడింది. మరోవైపు నిఫ్టీ 488.05 పాయింట్లు కోల్పోయి 23,151.10 వద్ద ముగిసింది. గ్యాస్ సరఫరాకు అంతరాయం ఏర్పడవచ్చని, ఇంధన ధరలు పెరగొచ్చని ఇన్వెస్టర్లు ఆందోళన చెందడంతో అన్ని రంగాల్లో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. మార్కెట్లలో అస్థిరతను సూచించే ఇండియా విక్స్ ఇండెక్స్ 5.23 శాతం పెరిగి 22.65 స్థాయికి చేరింది. బెంచ్‌మార్క్ సూచీలతో పాటు బ్రాడర్ మార్కెట్లు కూడా కుదేలయ్యాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 2.62 శాతం, స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 2.52 శాతం మేర పతనమయ్యాయి.రంగాలవారీగా చూస్తే, నిఫ్టీ మెటల్ ఇండెక్స్ ఏకంగా 5 శాతం నష్టపోయింది. పీఎస్‌యూ బ్యాంక్, మీడియా సూచీలు కూడా భారీగా నష్టపోయాయి. సెన్సెక్స్‌లో భారతీ ఎయిర్‌టెల్, హిందుస్థాన్ యూనిలీవర్ మినహా మిగిలిన అన్ని షేర్లు నష్టాల్లోనే ముగిశాయి. ఎల్ అండ్ టీ, టాటా స్టీల్, ఎస్‌బీఐ, మారుతీ సుజుకీ, యాక్సిస్ బ్యాంక్ షేర్లు ప్రధానంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. మరోవైపు, డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ వరుసగా రెండో వారం కూడా బలహీనపడి, సరికొత్త రికార్డు కనిష్ఠ స్థాయికి చేరింది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించడమే ఈ పతనానికి కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. నిఫ్టీకి 23,100 వద్ద తక్షణ మద్దతు ఉందని, 23,450-23,500 స్థాయి నిరోధకంగా పనిచేస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడి రూ.18 లక్షలకు పైగా మోసం చేసిన ఇద్దరు అరెస్ట్

**- వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ : శ్రీనివాస్**




**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** కరీంనగర్ జిల్లా,గంగాధర మండలం ఓద్యారం గ్రామానికి చెందిన సత్పది సాయితరుణ్ (27) పూజారిగా పనిచేస్తూ బెట్టింగ్‌లో నష్టపోవడంతో వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంఈఓ చెన్నమాధవుని రామరాజును నమ్మబలికి అతని ఫోన్‌పే, పేటీఎం ద్వారా విడతల వారీగా రూ.18,46,885లను ఇల్లంతకుంట మండలం నరసక్కపేట గ్రామానికి చెందిన ధామేర హరీష్ ఖాతాకు ట్రాన్స్ఫర్ చేశాడు.ఆ డబ్బును ఎరావ్ బెట్టింగ్ యాప్‌లో పెట్టి ఆడినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి సాయితరుణ్, హరీష్‌లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రెండు మొబైల్ ఫోన్లు, రూ.80 వేల నగదు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.డిజిటల్ లావాదేవీల పిన్‌లు, ఓటీపీలు ఇతరులతో పంచుకోవద్దని పోలీసులు ప్రజలకు సూచించారు.

# విడివిడిగా గ్రేటర్ ఎన్నికలు

రేవంత్ రెడ్డి మూడు కార్పొరేషన్ల పరిధిలో 99 రోజుల ప్రత్యేక అభివృద్ధి కార్యాచరణను ప్రకటించారు. ఈ స్వల్ప కాలంలో పెండింగ్‌లో ఉన్న కీలక ప్రాజెక్టులను పూర్తి చేసి, ఆపై భారీ స్థాయిలో ప్రారంభోత్సవాల ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని చూస్తున్నారు. ఒకవైపు పాలనను వికేంద్రీకరిస్తూనే, మరోవైపు అభివృద్ధి పనులతో ప్రత్యర్థుల విమర్శలకు చెక్ పెట్టాలనేది ప్రభుత్వ ఎత్తుగడగా కనిపిస్తోంది.

### విడివిడి ఎన్నికల వెనుక అసలు లెక్కలు

మూడు కార్పొరేషన్లకు వేర్వేరు సమయాల్లో ఎన్నికలు జరపడం ద్వారా ఒక ప్రాంతంలో వచ్చిన ఫలితం లేదా ప్రభావాన్ని మరో ప్రాంతంలో తమకు అనుకూలంగా మార్చుకోవచ్చని కాంగ్రెస్ భావిస్తోంది. ఇది ప్రతిపక్షాల ఏకాగ్రతను దెబ్బతీయడంతో పాటు, అధికార యంత్రాంగాన్ని ఒకే చోట కేంద్రీకరించి గెలుపు అవకాశాలను మెరుగుపరుచుకోవడానికి దోహదపడుతుందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. భాగ్యనగర త్రిశూల వ్యూహంతో మేయర్ పీఠాలను దక్కించుకోవడానికి రేవంత్ రెడ్డి భారీ స్కెచ్ సిద్ధం చేసినట్లు స్పష్టమవుతోంది. ఎంత మేర వర్కవుట్ అవుతాయన్నది వేచి చూడాల్సిందే.

# అమ్మ బాటలో చిన్నమ్మ

తెలిసిందే. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆమె ఆవిష్కరించారు. నలుపు, తెలుపు, ఎరుపు రంగుల్లో ఉన్న జెండాపై అన్నాదురై, ఎంజీఆర్, జయలలిత ఫోటోలను ఉంచారు. అన్నాదురై, ఎంజీఆర్, జయలలిత చూపిన మార్గంలోనే తమ పార్టీ పయనిస్తుందని శశికళ స్పష్టం చేశారు. పేదలు, అణగారిన వర్గాలు, సామాన్యుల కోసమే తమ పార్టీ పనిచేస్తుందని ఉద్ఘాటించారు."ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశం, డీఎంకేను ఎదుర్కోవాలనే లక్ష్యంతో ఎంజీఆర్ అన్నాడీఎంకే పార్టీని స్థాపించారు, పేదల పక్షాన నిలబడాలనే గాఢమైన సంకల్పంతో ఈ ఉద్యమం ఆవిర్భవించిందని ఆయన నొక్కి చెప్పారు, నేను మీకు ఇంతకు ముందే చెప్పినట్లుగా ఎంజీఆర్ ప్రజల కోసమే ఈ పార్టీని ప్రారంభించారు. డీఎంకేని ఎదుర్కోవడమే దీని వెనుక ఉన్న ప్రధాన కారణం. ఒక్క చెట్టుతోనే తోట ఎప్పుడూ ఏర్పడదు కదా! మా పార్టీ కార్యకర్తలు, ప్రజలతో కలిసి మేము ఒక తోటలాగా (సమూహంగా) ముందుకు వచ్చాం" అని శశికళ పేర్కొన్నారు. కాగా, 2016 సెప్టెంబరులో అమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరినప్పుడు జయకు వీర విధేయుడు పన్నీర్‌సెల్వం సీఎం అయ్యారు. అదే ఏడాది డిసెంబరులో జయలలిత మరణం తర్వాత ఓపీఎస్‌ను బలవంతంగా కిందకు దింపి ముఖ్యమంత్రిగా తన అనుచరుడు ఎడప్పాడి పళనిసామిని నియమించారు. కానీ, జయలలిత అక్రమాస్తుల కేసులో శశికళ దోషిగా తేలడంతో ఆమె జైలుకు వెళ్లడం, తర్వాత జరిగిన పరిణామాలతో చివరకు అన్నాడీఎంకే పార్టీ నుంచే ఆమెను బహిష్కరించారు.

# రేవంత్ రెడ్డి బినామీ అక్రమాల ఆరోపణలు

కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. సేకరించిన సాక్ష్యాధారాలు పోయాయని ప్రభుత్వ అధికారులు కోర్టులో చెప్పడం దారుణమని, ఇది అధికారులపై ముఖ్యమంత్రి చేస్తున్న ఒత్తిడికి నిదర్శనమని మండిపడ్డారు. రాష్ట్ర విచారణ సంస్థలు, పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పోయిందని, విచారణ సజావుగా సాగకుండా ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆయన ఆరోపించారు.

### ఎన్సీఎల్టీ విచారణలోనూ జోక్యం చేసుకున్నారు - కేటీఆర్

నేషనల్ లా ట్రిబ్యునల్ విచారణలో కూడా రేవంత్ రెడ్డి జోక్యం చేసుకున్నారని, ఇప్పటికే ఈ వ్యవహారంలో నిజాలు నిగ్గుతేల్చాలని సుప్రీంకోర్టు సూచించినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేటీఆర్ ఆరోపించారు. నిష్పాక్షిక విచారణ జరగాలంటే కేంద్ర సంస్థలైన సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ , సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ రంగంలోకి దిగాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం ఆర్థిక అక్రమాలే కాకుండా, వ్యవస్థలను మేనేజ్ చేస్తున్న తీరుపై సమగ్ర దర్యాప్తు అవసరమని కోరారు.

### ఇతర కేంద్ర మంత్రులకూ లేఖల కాపీలు పంపిన కేటీఆర్

అమిత్ షాతో పాటు ఈ లేఖ ప్రతులను కేంద్ర మంత్రులు నిర్మల సీతారామన్, పీయూష్ గోయల్, మరియు అర్జున్ రామ్ మేఘ్వాల్‌లకు కూడా కేటీఆర్ పంపించారు. బినామీ కంపెనీల ద్వారా రాష్ట్ర ఖజానాను లూటీ చేస్తున్నారని, కార్పొరేట్ గవర్నెన్స్ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఆయన ఫిర్యాదు చేశారు. ఈ పరిణామం తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యమంత్రి వర్సెస్ కేటీఆర్ పోరును జాతీయ స్థాయికి తీసుకెళ్లినట్లయింది.

# తెలంగాణలో భారీ జీఎస్టీ స్కామ్

ఎస్‌కేజీ ట్రేడింగ్ కంపెనీ ప్రొప్రైటర్ సందీప్ కుమార్ గోయల్‌ను జీఎస్టీ అధికారులు అరెస్ట్ చేశారు. నకిలీ ఇన్వాయిస్‌లను సృష్టించిన నిందితుడు సందీప్ కుమార్ గోయల్ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ తీసుకున్నట్లు విచారణలో గుర్తించారు. అయితే ఈ ఎస్‌కేజీ ట్రేడింగ్ కంపెనీ మాత్రమే కాకుండా సందీప్ కుమార్ గోయల్‌కు సంబంధం ఉన్న ఇతర కంపెనీల్లోనూ అక్రమాలు జరిగినట్లు వెల్లడైంది. ఈ క్రమంలో వాటి రిజిస్ట్రేషన్లను రద్దు చేసిన అధికారులు సందీప్ కుమార్ గోయల్‌ను జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపించారు. ఎస్‌కేజీ ట్రేడింగ్ కంపెనీ ద్వారా సందీప్ కుమార్ గోయల్ ఎలాంటి వస్తువులు అమ్మకుండానే కేవలం పేపర్ల మీదే ఇన్‌వాయిస్‌లను తయారు చేసి కోట్ల రూపాయల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను నిబంధనలకు విరుద్ధంగా క్లెయిమ్ చేసినట్లు జీఎస్టీ అధికారులు గుర్తించారు.ఎస్‌కేజీ కంపెనీ ఒక్కటే కాకుండా సందీప్‌తో సంబంధాలు ఉన్న హెచ్ఎఫ్‌సీ స్టీల్ ట్యూబ్స్ అండ్ వాల్వ్స్ విజయ్ ఇండస్ట్రియల్ నీడ్స్ ఎల్ఎల్‌పీ వంటి ఇతర సంస్థల పేర్లతో కూడా ఇదే రకమైన మోసాలకు పాల్పడినట్లు వెల్లడైంది. ఈ భారీ మోసం బయటికి రావడంతో జీఎస్టీ అధికారులు వెంటనే రంగంలోకి దిగి విచారణ చేశారు. జీఎస్టీ మోసాలకు పాల్పడిన 2 సంస్థల జీఎస్టీ రిజిస్ట్రేషన్లను రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ జీఎస్టీ చట్టం-2017 కింద నిందితుడు సందీప్ కుమార్‌పై కేసు కూడా నమోదు చేశారు. సందీప్ కుమార్ గోయల్‌ను కోర్టులో హాజరుపరచగా అతనికి జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ జడ్జి ఆదేశాలు ఇచ్చారు. ప్రభుత్వ ఖజానాకు గండికొట్టే ఇలాంటి ఫేక్ ఐటీసీ క్లెయిమ్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామని వాణిజ్య పన్నుల శాఖ అధికారులు హెచ్చరించారు. ఎస్‌కేజీ ట్రేడింగ్ కంపెనీ ట్రాన్సాక్షన్లపై సమగ్ర దర్యాప్తు చేపట్టారు. ఫేక్ ఇన్‌వాయిస్‌లను తయారు చేసి మోసాలకు పాల్పడే వారిపై ఎప్పటికప్పుడు నిఘా ఉంటుందని తేల్చి చెప్పారు.

# ఏపీ హైకోర్టు జడ్జిగా జస్టిస్ లిసా గిల్ ప్రమాణస్వీకారం

దీంతో ఏపీ హైకోర్టుకు తొలి మహిళా చీఫ్ జస్టిస్‌గా జస్టిస్ లీసా గిల్ చరిత్ర సృష్టించనున్నారు. ఈ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, రిజిస్ట్రార్ జనరల్, బార్ అసోసియేషన్ ప్రతినిధులు , ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### ఒకే రోజు 3వేల కేసులు పరిష్కరించిన జస్టిస్ లీసా గిల్

ఇకపోతే జస్టిస్ లీసా గిల్ చండీగఢ్‌లోని రాష్ట్ర న్యాయసేవల అథారిటీ కార్యనిర్వాహక చైర్‌పర్సన్‌గా పనిచేశారు.డిసెంబర్ 2024లో జరిగిన జాతీయ లోక్ అదాలత్ ఒకే రోజులో దాదాపు 3,000 కేసులను పరిష్కరించారు. జస్టిస్ లీసా గిల్ సింగిల్ మరియు డివిజన్ బెంచ్‌లకు అధ్యక్షత వహించి క్రిమినల్, ఫ్యామిలీ మరియు సర్వీస్ లా అంతటా తీర్పులు వెలువరించింది. జనవరి 2026లో జస్టిస్ గిల్ మరియు జస్టిస్ మీనాక్షి ఐ మెహతాలతో కూడిన డివిజన్ బెంచ్ 2014 హత్య కేసులో రోహ్తక్ వ్యక్తిని నిర్దోషిగా విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇకపోతే జస్టిస్ గిల్ 16 నవంబర్ 2028న పదవీ విరమణ చేయనున్నారు.

# వంటగ్యాస్ కొరత ఆందోళనలు

ఉన్నాయి. ఈ నేపథ్యంలో వంటగ్యాస్ కొరత ప్రచారంపై కేంద్ర ప్రభుత్వం మరోసారి స్పందించింది. వంటగ్యాస్ గురించి ఆందోళన అవసరం లేదని స్పష్టం చేసింది. అవసరం లేకపోయినా ఆందోళనలతో బుక్ చేయవద్దని సూచించింది. దేశంలో గృహ అవసరాలకు తగిన వంటగ్యాస్ అందుబాటులో ఉందని వెల్లడించింది. ఉత్పత్తిని పెంచాలని కంపెనీలను కూడా ఆదేశించినట్లు తెలిపింది. ఈ మేరకు పెట్రోలియం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాతశర్మ మీడియాతో మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా వంటగ్యాస్ కొరత లేకుండా ఉండేందుకు ఎల్పీజీ ఉత్పత్తిని సుమారు 30 శాతం పెంచినట్లు తెలిపారు. చమురుశుద్ధి కర్మాగారాలలో తగినంత ముడిచమురు నిల్వలు ఉన్నాయని ఆమె తెలిపారు. ప్రభుత్వం పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తోందని అన్నారు. గ్యాస్ కొరత లేకుండా కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని అన్నారు. దేశంలో, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ నిల్వలు ఉన్నాయని ఆందోళన అవసరం లేదని కేంద్రం రెండు రోజుల క్రితం కూడా ప్రకటించింది.

# పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు శుభాకాంక్షలు

**- కరీంనగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ : నిరంజన్ రెడ్డి**



**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** నేటి శనివారం నుండి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థి విద్యార్థినులకు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ తరఫున ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ. నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే ముఖ్యమైన దశ అని పేర్కొంటూ ఎలాంటి భయం, ఆందోళన లేకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. సమయపాలన పాటిస్తూ పరీక్షా కేంద్రానికి ముందుగానే చేరుకుని ప్రశ్నాపత్రాన్ని జాగ్రత్తగా చదివి సమాధానాలు రాయాలని అన్నారు.విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సీఐ నిరంజన్ రెడ్డి ఆకాంక్షించారు.

## సీజ్ చేసిన నిర్మాణంలో వ్యాపారం ప్రారంభం






అమీన్‌పూర్(ప్రశ్న న్యూస్ ) మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన బహుళ అంతస్తుల భవనాన్ని అమీన్పూర్ సర్కిల్ జిహెచ్ఎంసి అధికారులు నోటీసులు అంటించి సీజ్ చేశారు. సీజ్ చేసిన అతి కొద్ది రోజులలోనే జిహెచ్ఎంసి అధికారులు అంటించిన సీజ్ నోటీసును తొలగించి వ్యాపారం ప్రారంభించాడు నిర్మాణదారుడు. ఈ నిర్మాణం ఏ రకంగా సక్రమం అయ్యిందో తెలిస్తే అమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలో నిబంధనకు విరుద్ధంగా నిర్మించిన ఎన్నో బహుళ అంతస్తుల భవనాలను సక్రమం చేసుకునే అవకాశం ఉంటుందని అక్రమ నిర్మాణదారులు ఉవ్విల్లూగుతున్నారు.

# శ్రీ తిరుమలనాథ స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించిన టిటిడి ఛైర్మెన్



యాదగిరిగుట్ట(ప్రశ్న న్యూస్) భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం చీకటిమామిడి గ్రామంలో వెలసిన శ్రీ తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు పట్టువస్త్రాలను సమర్పించారు.శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయానికి టిటిడి ఛైర్మెన్ కు ఆలయ పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనాంతరం ఆలయ అధికారులు, అర్చకులు తీర్థప్రసాదాలను అందించారు. అనంతరం తిరు కల్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా టిటిడి ఛైర్మెన్ మాట్లాడుతూ, తిరుమల పేరుతో తిరుమలనాథ స్వామి ఆలయం ఉండడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎన్నో వందల ఏళ్ళ చరిత్ర ఉన్న శ్రీ తిరుమలనాథ స్వామి వారు భక్తులు కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారమని తెలిపారు. ఈ ఆలయ అభివృద్ధికి టిటిడి సహకారం అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తీర్ మార్ మల్లన్న, ఆలయ అధికారులు, సిబ్బంది, అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



తిరుపతి(ప్రశ్న న్యూస్)శ్రీ కోదండరామస్వామి వారి ఆలయంలో శుక్రవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. ఆలయంలో మార్చి 17 నుండి 25వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి . బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం 6.30 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఇందులో భాగంగా ఆలయాన్ని శుద్ధి చేసి, పసుపు, కుంకుమ, చందనం, కర్పూరం, కిచిలిగడ్డ, కస్తూరి పసుపు, పచ్చాకు తదితరాలతో తయారుచేసిన సుగంధ మిశ్రమాన్ని గర్భాలయ గోడలకు ప్రోక్షణ చేశారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, ప్రధాన అర్చకులు ఎపి.ఆనందకుమార్ దీక్షితులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఇతర అధికారులు, అర్చకులు పాల్గొన్నారు. శ్రీ కోదండరాముని బ్రహ్మోత్సవాలకు మార్చి 16వ తేదీ రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు ఘనంగా అంకురార్పణ జరుగనుంది. ఈ సందర్భంగా సేనాధిపతి ఉత్సవం, మేదిని పూజ, మృత్సంగ్రహణం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# శ్రీశైలంలో స్వామి అమ్మవార్లకు ఊయలసేవ



శ్రీశైలం (ప్రశ్న న్యూస్ ) లోకకల్యాణం కోసం దేవస్థానం శుక్రవారం సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించనున్నది.ప్రతి శుక్రవారం రోజు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.

అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది.ఊయలసేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి.పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

## ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకు వేగవంతంగా పనులు పూర్తి చేయాలి:టీటీడీ జేఈవో వి. వీరబ్రహ్మం



ఒంటిమిట్ట (ప్రశ్న న్యూస్)శ్రీ కోదండరామస్వామి వారి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని టీటీడీ జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ఒంటిమిట్టలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మార్చి 16 నుండి నిత్య అన్నప్రసాదం వితరణ ప్రారంభించనున్నట్లు తెలిపారు. టీటీడీలోని అన్ని విభాగాలు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకొని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.అలాగే ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన నిత్య అన్నప్రసాద భవనాన్ని మార్చి 16న ప్రారంభించనున్నట్లు తెలిపారు.అనంతరం ఆయన అధికారులతో కలిసి ఆలయ నాలుగు మాడ వీధులు, నిత్య అన్నప్రసాద భవనం, శ్రీ సీతారాముల కల్యాణ వేదికలను పరిశీలించి పలు సూచనలు చేశారు.తదుపరి టీటీడీ జిల్లా అధికారులతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ సీఈ టి.వి.సత్యనారాయణ, ఎస్ఈ (ఎలక్ట్రికల్) వెంకటేశ్వర్లు, గార్డెన్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, డిప్యూటీ ఈవోలు శివప్రసాద్, సెల్వం, డీఈ (ఎలక్ట్రికల్) రవి శంకర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# నీలోజిపల్లిలో శుద్ధజలం కేంద్రం పరిశీలన - విద్యుత్ బకాయిలతో కమిటీ రద్దు

- గ్రామ ప్రజలకు శాశ్వతంగా శుద్ధ జలాన్ని అందిస్తానన్న గూడ అంజయ్య సేవా స్ఫూర్తి అభినందనీయం
- బాల వికాస స్వచ్ఛంద సంస్థ కో - ఆర్డినేటర్,సర్పంచ్ భాస్కర్ ఆధ్వర్యంలో అంజయ్యకు ఘన సన్మానం - అభినందనలు
- ఈనెల 30 న నూతన కమిటీ ఏర్పాటు - సర్పంచ్ ఆధ్వర్యంలో శుద్ధజలం ప్లాంట్ నిర్వహణ
- బాల వికాస స్వచ్ఛంధ సేవా సంస్థ కో - ఆర్డినేటర్ : మధుసూధన్



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామంలో బాల వికాస సామాజిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శుద్ధజలం కేంద్రాన్ని శుక్రవారం సంస్థ కో-ఆర్డినేటర్ మధుసూదన్ క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్రం నిర్వహణపై సమీక్ష నిర్వహించిన ఆయన, గత నిర్వాహకులు ఏడున్నర సంవత్సరాలుగా కేంద్రాన్ని నిర్వహిస్తూ రూ.2.30 లక్షల విద్యుత్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న కమిటీని రద్దు చేసి, ఈ నెల 30వ తేదీన నూతన కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా కో-ఆర్డినేటర్ మధుసూదన్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు తక్కువ ఖర్చుతో స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో శుద్ధజలం కేంద్రం ఏర్పాటు చేయబడిందన్నారు. కేంద్రం సక్రమంగా నిర్వహించేందుకు గ్రామ ప్రజల సహకారం ఎంతో అవసరమని, త్వరలోనే నూతన కమిటీని ఏర్పాటు చేసి కేంద్రాన్ని మరింత సమర్థంగా నడిపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.గ్రామానికి చెందిన గూడ అంజయ్య తమ దివంగత తల్లిదండ్రులు గూడ నర్సింహారెడ్డి -- సుశీల జ్ఞాపకార్థం గ్రామ ప్రజలకు శాశ్వతంగా ఉచితంగా శుద్ధజలం (మినరల్ వాటర్) అందిస్తానని హామీ ఇచ్చారు.గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఉచితంగా శుద్ధజలం అందించేందుకు ముందుకు వచ్చిన గూడ అంజయ్య సేవాభావం ఆదర్శనీయం అని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామ అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు.దీనికి స్పందించిన బాల వికాస స్వచ్ఛంద సంస్థ కో-ఆర్డినేటర్ మధుసూదన్, సర్పంచ్ అనుముల భాస్కర్, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు గూడ అంజయ్య సేవాభావాన్ని అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించి హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కుసుంబ మహేందర్, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య,మాజీ సర్పంచ్ కూస రవీందర్,వార్డు సభ్యులు కొనుకటి కమలాకర్, కూస నరేష్, కూస తిరుపతి, ఉమ్మారెడ్డి అనిల్, గ్రామస్తులు గూడ బాలకిషన్, ఆవుల మల్లయ్య, తిమ్మాపురం సతీష్,అనుముల దేవయ్య, చెంచు సంపత్, కడుదుల తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నో జన్మల పుణ్యఫలంతోనే వైదిక విద్యను అభ్యసించే అవకాశం

**- శ్రీ శృంగేరీ శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీ విధుశేఖర భారతి స్వామీజీ**



**తిరుపతి (ప్రశ్న న్యూస్ )** ఎన్నో జన్మల్లో పుణ్యం చేసుకుంటేగానీ వైదిక విద్యను అభ్యసించే అవకాశం కలగదని శ్రీ శృంగేరీ శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీ విధుశేఖర భారతి స్వామీజీ తెలియజేశారు. తిరుమలలోని ధర్మగిరి వద్ద ఉన్న శ్రీవేంకటేశ్వర వేద విజ్ఞాన పీఠంలో ఆరు రోజుల పాటు నిర్వహించిన 29వ శ్రీవేంకటేశ్వర వేద శాస్త్ర ఆగమ విద్వత్ సదస్సులో చివరిరోజైన శుక్రవారం సమాపనోత్సవానికి (విజయోత్సవానికి) విశిష్ట అతిథిగా ఆయన విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన వేద విద్యార్థులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేస్తూ ధర్మమే సమస్త ప్రపంచానికి ఆధారమని, వైదికమార్గం ద్వారానే ప్రపంచ శ్రేయస్సు లభిస్తుందని చెప్పారు. పరమ పవిత్రమైన తిరుమలక్షేత్రంలో ఉన్న వేద విజ్ఞాన పీఠం ప్రాచీన కాలం నుండి వేద, శాస్త్ర, ఆగమ విద్యలకు సంజీవనిగా నిలుస్తోందన్నారు.వైదిక విద్య చాలా ఉత్కృష్టమైన విద్య అని, అన్ని ప్రమాణాల్లో వేదాలే సర్వ శ్రేష్టమైనవి అని తెలిపారు. వైదిక విద్యకు ఆచారం, సాంప్రదాయమే ముఖ్యమని చెప్పారు. వైదిక విద్యను అభ్యసించిన వారిని సమాజం మొత్తం గౌరవించాలని తెలియజేశారు.అనంతరం ఆయన పరీక్షల్లో ఉత్తీర్ణులైన 313 మంది విద్యార్థులను సన్మానించి విజయ పత్రికలను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర వేద విజ్ఞాన పీఠం ప్రిన్సిపాల్ కుప్పా శివసుబ్రహ్మణ్య అవధాని, ఇతర పండితులు పాల్గొన్నారు.

# తహసిల్దార్, ఆర్ఐ ఇద్దరు వీఆర్వోలు సస్పెన్షన్

గుంటూరు (ప్రశ్న న్యూస్ )తాడికొండ తహసిల్దార్, ఆర్ఐ ఇద్దరు వీఆర్వోలు సస్పెన్షన్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఉత్తర్వులు జారీ చేశారు. భూమి మ్యుటేషన్ వ్యవహారంలో నిబంధనలకు విరుద్ధంగా, లోపబోయిష్టంగా చేపట్టడం పట్ల విచారణ చేపట్టి తహసిల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ తో సహా ఇద్దరు వీఆర్వోలను సస్పెన్షన్ చేశారు. ఇటువంటి తప్పులు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సంఘటనతో హెచ్చరించారు. ఇందులో భాగంగా తహసిల్దార్ పి. మెహర్ కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎన్.హనుమంతరావు, తాడికొండ - 3 స్వర్ణ గ్రామం గ్రామ రెవెన్యూ అధికారి టి.బ్రహ్మయ్య, తాడికొండ - 4 స్వర్ణ గ్రామం గ్రామ రెవెన్యూ అధికారి జి.రాంబాబులను సస్పెన్షన్ చేశారు.

# రైతులకు ప్రతి ఏటా రూ.20 వేల ఆర్థిక సాయం ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్

- సీఎం చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతి
- రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తోంది
- వైసీపీ హయాంలో రైతుల్ని దగా చేశారు
- మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి




ప్రకాశం (ప్రశ్న న్యూస్) మద్దిపాడు గ్రామంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక సహాయం చేయడంతో పాటు వ్యవసాయ అభివృద్ధి కోసం సాంకేతిక పరిజ్ఞాన వినియోగం పెంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. శుక్రవారం మద్దిపాడులో నిర్వహించిన 2025 - 26 సంవత్సర జిల్లాస్థాయి ' అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ ' మూడవ విడత నిధుల జమ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ .పి.రాజాబాబు, సంతనూతలపాడు ఎమ్మెల్యే .బి.ఎన్.విజయకుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ముప్పవరపు సుచిత్ర, పొగాకు ఉత్పత్తిదారుల సహకార సంఘం ఛైర్మన్ జయంతి బాబు, ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ గోపీచంద్, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, స్థానిక ఏఎంసి చైర్ పర్సన్ రాజేశ్వరి, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రధానమంత్రి .నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ప్రసంగాలను ప్రత్యక్షంగా వీక్షించారు. అనంతరం మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద జిల్లాలోని రైతులకు ఈ ఏడాది మూడు విడతలలో కలిపి రూ.471.34 కోట్ల ఆర్థిక ప్రయోజనం కలిగిందన్నారు. ఈనాము భూ సమస్యలను పరిష్కరిస్తామని, విత్తనాలు, ఎరువులు, పంట ఉత్పత్తుల కొనుగోలు వంటి అన్ని విషయాలలో రైతులకు అండగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు.

# ఆటో డ్రైవర్ల ధర్నా

**- ఉచిత బస్సు సౌకర్యాన్ని ఎత్తివేయాలి**

**- గ్యాస్ రేట్లు తగ్గించాలి రాపిడో ఓలా ఉబర్ లను రద్దు చేయాలి**



**జవహర్ నగర్ ( ప్రశ్న న్యూస్)** మల్కాజ్గిరి జోన్ కీసర సర్కిల్ పరిధిలోని జవహర్ నగర్ ప్రధాన రహదారిపై ఐకమత్యం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పలువురు ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఆటోలు నడుపుతూ అరకొర సంపాదనతో జీవనం కొనసాగిస్తున్న ఆటో డ్రైవర్ల కుటుంబాల బతుకులు గ్యాస్ రేట్లు ఆకాశాన్ని అంటడంతో రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఉచిత బస్సు, రాపిడో, ఓలా, ఉబర్, లాంటి సౌకర్యాల ఏర్పాటు వల్ల ఆటో డ్రైవర్ల నడ్డి విరిగిందని ఆటో నడపడమే జీవనాధారంగా శ్రమించే ఆటో కార్మికుల బతుకులు దుర్భరమై అధోగతి పాలయ్యాయని ఆక్రోషాన్ని వెలగక్కుతున్నారు ఆటో నడపడం తప్ప వేరే పని తెలియక చాలిసాలని సంపాదనతో కుటుంబాన్ని పోషించుకోలేక కష్టాల కొలిమి నుండి బయటపడలేక కొందరు ఆటో కార్మికులు ఆత్మహత్యలు గుండెపోటు కు గురై అసువులు బాసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని ఉద్వేగానికి గురవుతున్నారు ఇకనైనా ఆటో డ్రైవర్ల మనోవేదనను గ్రహించి గ్యాస్ రేట్లను తగ్గించాలని ఉచిత బస్సు సౌకర్యాన్ని ఎత్తివేయాలని రాపిడో ఓలా ఉబర్ సౌకర్యాలను కూడా రద్దు చేసి ఆటో కార్మికుల బతుకులను చక్కదిద్దాలని డిమాండ్ చేస్తున్నారు లేనియెడల కడుపు రగిలిన ఆటో కార్మికులం అందరం ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగి ఉప్పెన రేపుతామని హెచ్చరించారు

# ప్రాణహంతక వృక్షాన్ని తొలగించాలి

- రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి
- జోనల్ కమిషనర్ గంగ్వార్ కీసర సర్కిల్ కమిషనర్ వసంత లకు బాధితుల విన్నపం



**జవహర్ నగర్ (ప్రశ్న న్యూస్)** రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న వృక్షాన్ని తొలగించి భారీ వాహనదారులు ఎదుర్కొంటున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని వాహన చోదకులు విజ్ఞప్తి చేస్తున్నారు జవహర్ నగర్ నుండి యాప్రాల్ వెళ్లే ప్రధాన రహదారి పక్కన నయారా పెట్రోల్ బంక్ సమీపంలో జీకే ఫ్రైడ్ భవనాలకు ఎదురుగా ఉన్న తుమ్మ వృక్షం కొన్ని సంవత్సరాలుగా ప్రాణ హంతక వృక్షంగా మారిందని ఈ వృక్షం కారణంగా ఎన్నో భారీ వాహనాలు బోర్లపడి ఎన్నో రోడ్డు ప్రమాద సంఘటనలు చోటు చేసుకున్నాయని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మల్కాజ్గిరి జోన్ జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ఐఏఎస్ తో పాటు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కీసర సర్కిల్ కమిషనర్ వసంత ప్రత్యేక దృష్టి సారించి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతున్న ఈ తుమ్మ వృక్షాన్ని తక్షణమే తొలగించి ఈ ప్రధాన రహదారిలో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని వాహన చోదకులతో పాటు స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు

# యుద్ధభేరి సభను విజయవంతం చేయండి



**జవహర్ నగర్ (ప్రశ్న న్యూస్)** యుద్ధభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని జవహర్ నగర్ బహుజన సమాజ్ వాది పార్టీ నాయకులు అసెంబ్లీ ఇంచార్జ్ సుప్రియ రెడ్డి అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ బిర్రు యాకస్వామిలు పిలుపునిచ్చారు శుక్రవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయ సమయపంలో ఉన్న మహనీయులు బాబాసాహెబ్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాల వద్ద హలో బహుజన్ చలో బడంగ్ పేట్ బహుజనుల రాజ్యాధికార యుద్ధభేరి గోడపత్రికను పలువురు నాయకులతో కలిసి ఆవిష్కరించారు ఈ సందర్భంగా సుప్రియ యాకస్వామి లు మాట్లాడుతూ ఈనెల 15వ తారీకు ఆదివారం రోజు మహనీయులు కాన్షిరాం జయంతి సందర్భంగా బడంగ్ పేట్ మున్సిపల్ గ్రౌండ్లో బహుజన సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ ఆధ్వర్యంలో కాన్సిరాం జన్మదినం బహు జనుల పండుగ దినం అనే నినాదంతో నిర్వహించే భారీ బహిరంగ సభకు బహుజనులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు కులాలు, మతాల కుమ్ములాటకు తావివ్వకుండా తెలంగాణ రాష్ట్రాన్ని బహుజన రాజ్యాధికారిక రాష్ట్రంగా ఏర్పరచుకునేందుకోసం బహుజనులందరం ఐకమత్యంతో ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాల్సిన అవసరం ఎంత ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఇలా కాంత్ బహుజన సమాజ్ వాది పార్టీ సీనియర్ నాయకులు కృష్ణ జవహర్ నగర్ అధ్యక్షులు కలకోట ప్రభాకర్ ప్రధాన కార్యదర్శి బిర్రు సునీల్ తదితరులు పాల్గొన్నారు

# అడుసు పాలెం జగనన్న లేఅవుట్లో పేదల ఇళ్లపై కాలువ వేటు



**రేణిగుంట మార్చి 13** రేణిగుంట మండలం అడుసుపాలెం పరిధిలోని జగనన్న లేఅవుట్‌లో పేదల కలల ఇళ్లపై సాగునీటి కాలువ వేటు పడనుంది. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో రెవెన్యూ శాఖ ఎంతో ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన ఈ లేఅవుట్‌లో ప్రస్తుతం సాగునీటి కాలువ తవ్వకం పనులు స్థానికులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నాయి. లేఅవుట్ మ్యాప్‌లో కాలువ ఉందని సాకు చూపుతూ అధికారులు చేపడుతున్న ఈ తవ్వకాల వల్ల సుమారు 43 కుటుంబాలు తమ నిలువనీడను కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది.?తమకు కేటాయించిన ఇళ్ల స్థలాల పక్కనే, నిబంధనలకు విరుద్ధంగా కాలువ తీయడంపై కాలనీవాసులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల ఏకపక్ష నిర్ణయం వల్ల నిర్మించుకున్న ఇళ్లు దెబ్బతినడమే కాకుండా, రాకపోకలకు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి, మరోవైపు కాలువ తవ్వకాల పేరుతో వారి ఆశలను చిదిమేయడం సరికాదని స్థానికులు మండిపడుతున్నారు.?ఈ కాలువ పనుల వల్ల తమ ఇళ్లకు పగుళ్లు వచ్చే అవకాశం ఉందని, వర్షాకాలంలో నీరు ఇళ్లలోకి వచ్చే ప్రమాదం ఉందని వారు ఆవేదన చెందుతున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి, మ్యాప్‌లో ఉన్న లోపాలను సరిదిద్ది, పేదల ఇళ్లకు నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు

# ఎమ్మెల్యే దానం ను కలిసిన మాజీ కార్పొరేటర్ ఎం.ఆర్ శ్రీనివాసరావు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) పార్టీ ఫిరహాయింపుల వ్యవహారంలో ఎమ్మెల్యే దానం నాగేందర్ కు స్పీకర్ గడ్డం ప్రసాద్ క్లీన్ చిట్ ఇవ్వడంతో మాజీ కార్పొరేటర్ ఎం ఆర్ శ్రీనివాసరావు ఎమ్మెల్యే దానం నాగేందర్ ని కలిసి హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే దానం లాంటి నేతలు నీతి నిజాయితీగా ఉన్నారని అందుకోసమే స్పీకర్ కూడా క్లీన్ చీట్ ఇవ్వడం జరిగిందన్నారు. దానం నాగేందర్ ప్రజల మనిషి అని అందరికీ తెలిసిన విషయమేనని టిఆర్ఎస్ పార్టీ నేతలు దానం నాగేందర్ ఎదుగుదలను ఓర్వలేక ఇలా చేశారని ఎం ఆర్ శ్రీనివాసరావు మండిపడ్డారు.

## ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్స్ అండ్ యూత్ ఫెడరేషన్ ఉప్పల్ డివిజన్ అధ్యక్షురాలుగా కలకొండ విజయలక్ష్మి నియామకం



ఉప్పల్( ప్రశ్న న్యూస్) ఉప్పల్ డివిజన్ ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్ ఉప్పల్ డివిజన్ అధ్యక్షురాలిగా కలకొండ విజయలక్ష్మి ని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర మహిళా వింగ్ అధ్యక్షురాలు కాసోజు శంకరమ్మ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ రాజకీయంగా ఆర్థికంగా మహిళలు సమాజంలో అభివృద్ధి చెందినప్పుడే అన్ని రంగాల్లో మహిళలు ముందు వరుసలో నిలబడతారని నాకు ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర మహిళా వింగ్ అధ్యక్షురాలు కాసోజు శంకరమ్మ, జాతీయ వ్యవస్థాపకులు జైన్ కుమార్ చారి, జాతీయ మహిళా అధ్యక్షురాలు సుమన, జాతీయ గౌరవ అధ్యక్షులు జగదీష్ ఆచారి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నమ్మోజు నాగలక్ష్మి, లక్ష్మీ నరసింహ సేన చారి, శ్రీశైలం శ్రీనివాస్ చారి, సునీల్ చారికి ధన్యవాదాలు తెలుపుతున్నానని, డివిజన్ స్థాయిలో సంఘాన్ని మరింత బలోపేతం చేపడతానని, సంఘ అభివృద్ధికై పాటుపడతానని, మహిళలకు మార్గదర్శకత్వం అందిస్తూ సంఘ అభివృద్ధికి పాటుపడతానని ఈ సందర్భంగా అన్నారు.

# పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

- కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల అశోక్ నగర్ లోని అంగన్వాడీ కేంద్రంలో ఆకస్మిక తనిఖీ



సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల పట్టణం అశోక్ నగర్ లోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు రిజిస్టర్ తనిఖీ చేసి, మొత్తం ఎందరు పిల్లలు ఉన్నారని, రోజూ ఎందరు వస్తున్నారో ఆరా తీశారు. పలువురు పిల్లల తల్లులతో మాట్లాడి గుడ్డు, పోషకాహారం ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లల ఎత్తు, బరువు కొలిచిన వివరాలు, ఆన్లైన్ అలాగే రిజిస్టర్ నమోదు చేసిన వివరాలు పరిశీలించారు. కేంద్రంలో నిలువ ఉన్న గుడ్లు, బాలా అమృతం తనిఖీ చేశారు. పిల్లల ఎత్తు, బరువు కొలిచే యంత్రాల పనితీరు పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలు రోజూ వచ్చేలా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. పిల్లలు, గర్భిణులు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.

# జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరతలేదు

వదంతులు, అసత్య ప్రచారాలు నమ్మవద్దు: కలెక్టర్ గరిమ అగ్రవాల్

జిల్లా ఎనర్జీ మానిటరింగ్ కమిటీ సమావేశం

హాజరైన ఎస్పీ మహేష్ బి గితే



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు. ఎనర్జీ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిలిండర్ల పంపిణీ, స్టాక్ తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కమిటీ సభ్యులు, సిలిండర్ ఏజెన్సీల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఎనర్జీ మానిటరింగ్ కమిటీ జిల్లా చైర్మన్ గా కలెక్టర్, కన్వీనర్ గా జిల్లా పౌరసరఫరాల అధికారి, సభ్యులుగా వివిధ శాఖల అధికారులు ఉంటారని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా జిల్లాలో సిలిండర్ల నిల్వలు ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి అపోహలు పడవద్దని, వదంతులు నమ్మవద్దని సూచించారు. గృహ వినియోగదారులు తమ అవసరాలకు అనుగుణంగా గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ సూచించిన ధరలకు మాత్రమే సిలిండర్లను విక్రయించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ హాస్టళ్లు, స్కూళ్లు, అనాథ శ్రమాలు, ఆస్పత్రులకు ఇబ్బంది లేకుండా సిలిండర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్లను పక్కదారి పట్టించవద్దని, బ్లాక్ దందా చేయవద్దని సూచించారు. సిలిండర్ పక్కదారి పట్టినా.. బ్లాక్ దందా చేసినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా పౌర సరఫరాల అధికారి రాధాభాయ్, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, అఫ్జల్ బేగం, సౌజన్య, రూపేష్, లక్ష్మీరాజం, రజిత, గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలి

పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలి



**కౌతాళం** మండల కేంద్రంలో 16వ తేదీ నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కౌతాళం మండల విద్యాశాఖ అధికారి శోభారాణి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.ఈరేష్ మండల కార్యదర్శి సాయి వర్మ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన పదవ తరగతి పరీక్షల సమయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఎండలు పెరుగుతున్న దృష్ట్యా ప్రతి పరీక్షా కేంద్రం వద్ద చల్లని త్రాగునీటి సౌకర్యం కల్పించాలి అలాగే పరీక్షా గదుల్లో విద్యార్థులకు సరిపడా వెలుతురు ఉండాలని, ఫ్యాన్లు తిరిగేలా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని కోరారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్ మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి.పరీక్షల సమయంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా, ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని,గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థుల కోసం పరీక్షా సమయాలకు అనుగుణంగా అదనపు బస్సు సర్వీసులు నడపాలి వారు విజ్ఞప్తి చేశారు.విద్యార్థులకు మెరుగైన సౌకర్యం కల్పించలేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు అనిమేష్ నాయకులు రాము తేజు పాల్గొన్నారు.స్పందించిన మండల విద్యాశాఖ అధికారికౌతాళం మండలంలో 5 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని ప్రతి పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు సరిపడా బెంచీలు కుర్చీలు ఏర్పాటు చేస్తున్నామని, పరీక్ష గదులలో ఫ్యాన్లు లైట్ల తో పాటు విద్యార్థులకు మౌలిక సదుపాయాలు మరియు పరీక్ష కేంద్రాలలో ప్రథమ చికిత్సల కొరకు సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.

## సమాజంలో నిర్ణయాత్మక శక్తిగా

# ఆర్యవైశ్యులు

- 22న వాసవి మాత పారాయణం

**హైదరాబాద్** ఆర్యవైశ్యులు రాజకీయాలను, జయాపజయాలను ప్రభావితం చేయగల నిర్ణయాత్మక శక్తులని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. వారు రాజకీయాల్లో ఎదగాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఆర్య వైశ్య కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో వాసవి మహాశక్తి మహోత్సవం పేరిట 'వాసవి మాత పారాయణం' ఈనెల 22న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్నారు. 21 వేల పైచిలుకు భక్తులతో నిర్వహించే ఈ కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఎక్కనుంది. వాసవి మాత పారాయణం కార్యక్రమా నికి సంబంధించిన ముందస్తు పరిచయ కార్యక్రమం బంజారాహిల్స్లోని ఓ హోటల్లో జరిగింది. మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమం లోగో, పోస్టర్ను ఆవిష్కరించారు. ఐఅండ్పీఆర్ కమిషనర్ సీహెచ్ ప్రియాంక మాట్లాడుతూ.. వాసవి మహాశక్తి మహోత్సవం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్తా మాట్లాడుతూ.. 21 వేల మందితో నిర్వహించే సామూహిక పారాయణానికి వైశ్యులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. పారాయణంలో దాదాపు 35 వేల మంది పాల్గొంటారని అంచనా వేస్తున్నామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా టీవీల్లో దాదాపు 25 వేల మందికి పైగా వీక్షకులు పాల్గొంటారని తెలిపారు.

# ముగ్గురు మైనర్ బాలికలపై లైంగిక దాడి

- మైనర్ బాలుడి కీచకం

**నాగర్ కర్నూలు** ప్రేమ పేరుతో పలువురు మైనర్ బాలికలను మోసం చేసి అఘాయిత్యాలకు ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థి పాల్పడ్డాడు. అఘాయిత్యాలను ఫోన్లో చిత్రీకరణ.. డబ్బు ఇవ్వాలని లేదంటే ఆ దృశ్యాలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తానని, వారి తల్లిదండ్రులకు కూడా పంపిస్తానని బెదిరింపులకు గురి చేసారు. కొత్తపల్లి, నాగర్ కర్నూల్, వనపర్తికి చెందిన ముగ్గురు తోటి ఇంటర్ బాలికలను ప్రేమ పేరుతో కీచకుడు లోబర్చుకున్నాడు. ఓ మైనర్ బాలిక గర్భం దాల్చగా.. కొల్లాపూర్లోని సాయి కృప ఆసుపత్రిలో ఆమెకు అబార్షన్ చేయించారు.

ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగింది. విద్యార్థి ఆగడాలను భరించలేక బాధితుల్లో ఓ విద్యార్థిని తన తల్లిదండ్రులు, బంధువులకు చెప్పుకొని ఏడ్వడంతో విషయం బైటకి పొక్కింది. బాధితురాలి తల్లిదండ్రులు ఆ బాలుడిని కొట్టి.. అతడి నుంచి ఫోన్ లాక్కుని, అనంతరం అతడిని, ఫోనును పోలీసులకు అప్పగించారు. పోలీసులు నిందితుడిపై కేసు నమోదు చేసి.. జువెనైల్ హోంకు తరలించారు. కొల్లాపూర్లోని సాయి కృప ఆసుపత్రికి చెందిన ఇద్దరు వైద్యులు, ఓ నర్సును రిమాండ్ కు పంపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో

# కేంద్ర బృందం తనిఖీలు

**గుంటూరు** గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో కేంద్ర బృందం తనిఖీలు నిర్వహించింది. ఏడుగురు సభ్యులతో కేంద్ర బృందం తనిఖీలు చేసింది. కవరేజీకి వెళ్లిన మీడియా కు అనుమతినివ్వలేదు. ఫోటోలు వీడియోలు తీయొద్దు అంటూ ఆంక్షలు విధించారు. గుట్టుచప్పుడు కాకుండా కేంద్ర బృందం తనిఖీలు నిర్వహించింది.

# జూనియర్ డాక్టర్ ఆత్మహత్యాయత్నం

**నెల్లూరు** నెల్లూరు మెడికల్ కాలేజీలో పీజీ సెకండ్ ఇయర్ చదువుతున్న గుంటూరుకు చెందిన ఓ జూనియర్ డాక్టర్ వ్యక్తిగత కారణాలతో అధిక మోతాదులో టాబ్లెట్లు తీసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.

ఆమెను వెంటనే జీజీహెచ్ క్యాజువాలిటీకి తరలించి చికిత్స అందిస్తున్నారు. 'నా చావుకు ఎవరూ కారణం కాదు. నా అన్స్టబుల్ మైండ్ తో బతకలేకపోతున్నా. సారీ మా, సారీ పృథ్వీ, సారీ గీతా లక్ష్మి మేడం' అని రాసిన నోట్ లభించినట్లు ప్రిన్సిపల్ రాజేశ్వరి తెలిపారు. ఈ ఘటన సంచలనం సృష్టించింది.

## శ్రీవారిని దర్శించుకున్న

# కేంద్ర మంత్రి మురుగన్

**తిరుమల**దకేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి మురుగన్ నేడు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. సతీసమేతంగా విచ్చేసిన ఆయనకు టిటిడి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.దర్శనం అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలను అందించారు.

# ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందిస్తాం

**అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్ )అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని ప్రజలకు స్వచ్ఛమైన నీరును అందిస్తామని మున్సిపల్ ఛైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ భాగంగా శుక్రవారం అలియాబాద్ మున్సిపల్ కేంద్రంలోని వాటర్ ట్యాంక్ ను కమిషనర్ చంద్రశేఖర్ తో కలిసి ఛైర్ పర్సన్ శిరీష కృష్ణారెడ్డి శుభ్రం చేయించారు. ఈ సందర్బంగా ఛైర్ పర్సన్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో క్రమం తప్పకుండా మంచినీటి ట్యాంకులను శుభ్రం చేసి, ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని సరఫరా చేయాలని సిబ్బంది కి సూచించడం జరిగిందని తెలిపారు. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంటుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ చంద్ర శేఖర్, కౌన్సిలర్లు గుర్క కుమార్, గూదె వెంకటేశ్, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్ పెక్టర్ శ్రీనివాసులు, ఇంచార్జి రెవెన్యూ ఇన్స్ పెక్టర్ విజయ్ కుమార్, పట్టణ నాయకులు, ప్రజలు సభ్యులు పాల్గొన్నారు.

# పోస్ట్ ఆఫీస్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**ఆఫ్ పోస్ట్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ సంపత్ రెడ్డి**




మేడ్చల్ (ప్రశ్న న్యూస్ ) పోస్ట్ ఆఫీస్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆఫ్ పోస్ట్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ సంపత్ రెడ్డి సూచించారు. శుక్రవారం పోస్ట్ ఆఫీస్ లో గల పొదుపు ఖాతాల పై అలియాబాద్ మున్సిపల్ లాల్ గడి మలక్ పేట్ లో డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా సంపత్ రెడ్డి మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ లోని సుకన్య సమృద్ధి ఖాతా, రికరింగ్ డిపాజిట్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, మంత్లీ ఇన్కమ్ స్కీమ్, కిసాన్ వికాస్ పత్ర, నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్, తపాలా జీవిత బీమా, టైమ్ డిపాజిట్స్, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్, అటల్ పెన్షన్ యోజన, పిఎంఎస్బీవై, పిఎంజేజేబివై, ఇన్సూరెన్స్ పథకాలు హెల్త్ ఇన్సూరెన్స్, ఇండియా పోస్ట్ పేమెంట్, బ్యాంకింగ్ తదితర సేవల గురించి గ్రామ ప్రజలకు వివరించడం జరిగిందని తెలిపారు. ఈ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్ మాలతి, శామీర్ పేట్ సబ్ పోస్ట్ మాస్టర్ సుధీర్, లాల్ గడి మలక్ పేట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ రేణుక, వివిధ గ్రామాల బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధిపై దృష్టి పెట్టాలి

**లాండ్రి డ్రై క్లీనింగ్ సెంటర్ ను ప్రారంభించిన గుండ్ల పోచంపల్లి డివిజన్ అద్యక్షులు సాయిపేట శ్రీనివాస్**



మేడ్చల్( ప్రశ్న న్యూస్ )గుండ్ల పోచంపల్లి 299 డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన లాండ్రీ డ్రై క్లీనింగ్ సెంటర్ ను ప్రారంభించిన 299 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజుల్లో ఉద్యోగాల కోసం పోటీ తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో అవకాశాలు పరిమితంగా ఉండటంతో అనేక మంది యువత నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్నారని. ఈ పరిస్థితుల్లో యువత ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుత కాలంలో చిన్న పెట్టుబడితోనే అనేక వ్యాపారాలు ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. ఆన్లైన్ వ్యాపారాలు, ఫుడ్ వ్యాపారం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, మొబైల్ సర్వీస్ సెంటర్లు, టైలరింగ్, డిజిటల్ సేవలు వంటి రంగాల్లో యువత తమ ప్రతిభను నిరూపించుకోవచ్చు. సరైన ప్రణాళిక, పట్టుదల ఉంటే చిన్న వ్యాపారం కూడా పెద్ద విజయానికి దారి తీస్తుంది. ప్రభుత్వం కూడా యువత స్వయం ఉపాధి కోసం పలు పథకాలను అమలు చేస్తోందని సాయిపేట శ్రీనివాస్ అన్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు, శిక్షణ కార్యక్రమాలు, సబ్సిడీలు అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని యువత తమ భవిష్యత్తును నిర్మించుకోవాలి.స్వయం ఉపాధి ద్వారా యువత తమకే కాదు, మరికొంత మందికి కూడా ఉపాధి అవకాశాలు కల్పించగలరని దీనివల్ల దేశ ఆర్థికాభివృద్ధికి కూడా తోడ్పాటు అందుతుంది. అందుకే యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధిపై ముగ్గు చూపి స్వయం సమృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో 299 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసలా ఫిలిప్స్, వడ్డే ప్రవీణ్, తదితరులు పాల్గొన్నవారు

# చదువేనా... సంస్కారం నేర్పరా

**ఇంటర్ పరీక్షలు ముగిసిన వేల హైదరాబాద్ రోడ్లు చెత్తమయం**
**ప్రశ్నపత్రాలు, చదివిన పుస్తకాలు చించి పడేసిన విద్యార్థులు**
**పరిసరాల పరిశుభ్రత పై విద్యార్థులకు**
**అవగాహన కల్పించక పోతే భవిష్యత్తు అంధకారంలోకె**

(రహమాన్ అలీ-ప్రశ్న న్యూస్) చదివిస్తే ఉన్న మతి పోయింది అన్న సామెత గుర్తు వస్తుంది ఇటీవల ఇంటర్ పరీక్షలు రాసిన కొంతమంది విద్యార్థుల తీరు చూస్తుంటే..ఇంటర్ పరీక్షలు పూర్తి అయ్యి చివరి రోజు అవటం తో పరీక్షలు రాసిన విద్యార్థులు సంతోషం తో అరుస్తూ కేరింతలు వేశారు అక్కడి వరకు బాగానే ఉంది,కళాశాల బస్సు ఎక్కి క్రమశిక్షణ గా ఇంటికి వెళ్లాల్సిన విద్యార్థుల మతి గతి తప్పి చదివిన పుస్తకాలు,ప్రశ్నపత్రాలు చించి రోడ్లపై పడేసి నగరం మొత్తం చెత్తమయం చేశారు. నీట్ గా కనిపించే రోడ్లు అందవికారం గా మారాయి.. ఒకవైపు జి హెచ్ ఎం సి హైదరాబాద్ నగరం పరిశుభ్రం గా ఉంచేందుకు ఎన్నో విధాలుగా ప్రయత్నాలు చేస్తోంటే భవిష్యత్తు లో నగరం అభివృద్ధి కి పాటుపడాల్సిన యువత ఇలా చేయటం సరికాదు. ఇదంతా కేవలం విద్యార్థుల్లో అవగాహనా లోపమే.కళాశాలల యాజమాన్యం అడ్డగోలుగా ఫీజులు వసూలు చేసి విద్యార్థులకు చదువు ఒక్కటే నా సంస్కారం నేర్పించరా, తల్లితండ్రులు అదుపు నేర్పరా,అని నగరవాసులు మండి పడుతున్నారు.పరిసరాల పరిశుభ్రత పచ్చదనం పై సామజిక స్పృహ నేర్పించాల్సిన పూర్తి బాధ్యత కళాశాల యాజమాన్యాలపై ఉంటుంది. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు నేర్చుకుంటారు. ఉదయాన్నే లేచి నగరపు రోడ్లు ఊడ్చి శుభ్రం చేసే వారి కష్టం విద్యార్థులకు ప్రాక్టీకల్ గా చూపించి, పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యకరమైన జీవితానికి పునాది. మన ఇల్లు, వీధి, గ్రామం లేదా నగరాన్ని శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అంటువ్యాధులను అరికట్టి, పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు. చెత్తను బహిరంగంగా వేయకుండా,





చెట్లను పెంచడం మన బాధ్యత. పరిశుభ్రత - దైవభక్తి అనే నినాదంతో స్వచ్ఛ భారత్‌కు సహకరించేలా ఆరోగ్య కరమైన జీవితానికి పరిశుభ్రత ముఖ్యమని నేర్పించాలి అప్పుడే రేపటి తరానికి బంగారు భవిష్యత్తు అందించిన వారు అవుతారు.

# స్నేహ సొసైటీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం






నిజామాబాద్(ప్రశ్న న్యూస్) ఒక గొప్ప ఆశయంతో స్నేహ సొసైటీ మానసిక దివ్యాంగ పాఠశాలను ఏర్పాటు చేసారని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ నగర మేయర్ కే .ఉమారాణి పేర్కొన్నారు.మామూలు పాఠశాలల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు దీటుగా స్నేహ సొసైటీ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుంటున్నారని సంతోషం వ్యక్తం చేశారు.. స్నేహ సొసైటీ కి తమ వంతు బాధ్యతగా సహకారం అందజేస్తానని ఆమె హామీ ఇచ్చారు.. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లోగలస్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ మరియు సఖి వన్ స్టాప్ సెంటర్ సంయుక్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి, ప్రముఖ సీనియర్ వైద్య నిపుణులు డాక్టర్ ప్రతిమా రాజ్, డాక్టర్ బండారి సుజాత గైనకాలజిస్ట్ విజయలక్ష్మి హాస్పిటల్స్ నిజామాబాద్ , సౌందర్య నిజామాబాద్ అర్బన్ సిడిపిఓ ,ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ బైస సంగీత తదితరులు హాజరై ప్రసంగించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా శుభాకాంక్షలు తెలియజేశారు.. అలాగే స్నేహ సొసైటీ ఒక గొప్ప ఆశయంతో ఏర్పాటుచేసి ఎంతోమంది దివ్యాంగ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి గారిదని అభినందించారు.. మామూలు పాఠశాలల్లో చదివే విద్యార్థులకు దీటుగా స్నేహ సొసైటీ పాఠశాల దివ్యాంగ విద్యార్థులు అన్ని రంగాల్లో సకలాంగులకు దీటుగా ముందుంటున్నారని హర్షం వ్యక్తం చేశారు.. స్నేహ సొసైటీ అభ్యున్నతికి తమ వంతు బాధ్యతగా సహకారం అందజేస్తానని నిజామాబాద్ మేయర్ హామీ ఇచ్చారు... అనంతరం సీనియర్ వైద్యులు డాక్టర్ ప్రతిమారాజ్ మాట్లాడుతూ మహిళలందరూ వారు సాధించిన ప్రగతిని ప్రపంచానికి తెలియపరిచేందుకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.. ప్రతి ఆడపిల్ల మహిళలుగా రాణిస్తారని చెప్పారు.. ప్రతి ఆడపిల్ల ఒక లక్ష్యంతో కష్టపడి జీవితంలో వస్తున్న ఒడిదుడుకులను ఎదుర్కొని నిలబడి ముందుకు సాగినప్పుడే ఉన్నత స్థాయిలో రాణిస్తారని తెలిపారు.. మౌంట్ ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన ఘనత దివ్యాంగ మహిళకే దక్కిందని అలాగే ఎంతోమంది మహిళలు కష్టపడి చదువుకొని దేశస్థాయిలో టాపర్లు గా నిలిచిన ఘనత మహిళల్లో ఉందని అన్నారు.. భగవంతుడు దివ్యాంగులకు ఒక లోపం ఇచ్చినప్పటికీ పదింతల మేదో సంపత్తి ఇవ్వడం జరిగిందన్నారు.. సకలాంగులు చేయలేని పనిని దివ్యాంగులు ఎంత సులభంగా చేస్తారని తెలిపారు.. ప్రతి ఒక్కరూ ఓపికతో చదువుకొని ఉన్నత స్థాయిలో రాణించాలని తెలియజేశారు.. అనంతరం డాక్టర్ బండారి సుజాత ప్రముఖ గైనకాలజిస్ట్, అర్బన్ సిడిపిఓ సౌందర్య మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నిలదొక్కుకోవడానికి చదువు చాలా ముఖ్యమన్నారు..

ప్రస్తుతం ఆడ మగ అని తేడా లేకుండా ఆడపిల్లలు మహిళలు విద్యా ,వైద్యం, వ్యాపారం ప్రతి రంగంలో కూడా రాణిస్తున్నారని తెలియజేశారు.. ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని శ్రమ పట్టుదల నమ్మకంతో ధైర్యంతో ముందుకు సాగినప్పుడు ఉన్నత శిఖరాలు అధిరోహించడం జరుగుతుందన్నారు.. ఇప్పటికే ఆడపిల్లలు, మహిళలు, దివ్యాంగ విద్యార్థిని మహిళలు కూడా ఎన్నో అద్భుతాలు సృష్టించారని తెలియజేశారు.. ఒక మహిళ శారీరకంగా మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించగలుగుతుందన్నారు.. సమాజం కోసం, కుటుంబ రక్షణ కోసం పాటుపడుతున్న ప్రతి మహిళకు సమాజంతో పాటు మహిళలు అండగా నిలబడాలని సూచించారు.. అలాగే ముఖ్యంగా 14 నుండి 15 సంవత్సరాల లోపు పిల్లలకు గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ సంబంధించి హెచ్ పి వి వ్యాక్సిన్ అనేది ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తమ పిల్లలకు వ్యాక్సిన్ ఇప్పించాలని ఒక వైద్యురాలుగా చెప్పడం జరుగుతుందన్నారు.లక్ష్యం, శ్రమ, పట్టుదలతో ముందుకెళ్తే ఉన్నత శిఖరాలు అధిరోహించడం సాధ్యమవుతుందన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ బైస సంగీత మాట్లాడుతూ ఆంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రాముఖ్యత తెలుపుతూ పురుషులతో సమానంగా స్త్రీలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అయిన వారిని ప్రోత్సహించే వారు తక్కువ, మన పట్టుదల ధైర్యం తో ఏ రంగంలోనై రాణించవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులైన బైస సంగీత, వీరనేని రమాదేవి, బొడ్డు లక్ష్మీదేవి, ఎస్ .జ్యోతి , ప్రిన్సిపాల్ ప్రత్యేక పాఠశాల , పి రాజేశ్వరి , ప్రిన్సిపల్ మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలలను శాలువలు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో లత, తీరునగరి విరజ, సుధా వేరోనిక, రాజ్యలక్ష్మి , సునీత లను సన్మానించడం జరిగింది.

# 10 తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

**299 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్**



మేడ్చల్ ( ప్రశ్న న్యూస్ )నేటి నుండి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నా నేపథ్యంలో పరీక్షలకు హాజరవుతున్న పదో తరగతి విద్యార్థులకు గుండ్ల పోచంపల్లి 299 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ సాయి పేట శ్రీనివాస్ బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు ధైర్యంగా ఏకాగ్రతతో పరీక్షకు హాజరుకావాలని ఆయన సూచించారు. ప్రతి పరీక్షకు మధ్య నాలుగు ఐదు రోజుల గడువు ఉన్నందున దానిని సద్వినియోగం చేసుకొని పరీక్షకు హాజరు కావాలని సాయి పేట శ్రీనివాస్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు అరగంట ముందే చేరుకొని పరీక్షకు హాజరు కావాలని అన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు భయపడకుండా ఆత్మవిశ్వాసంతో ప్రశ్నాపత్రాన్ని పూర్తిగా చదివి సమాధానాలు రాయాలని సాయిపేట శ్రీనివాస్ అన్నారు. సమయాన్ని వృధా చేయకుండా ప్రతి ప్రశ్నకు కొంత సమయం కేటాయిస్తూ అన్ని ప్రశ్నలకు సమాధానం రాస్తే మంచి ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. అలాగే ప్రతి విద్యార్థి హాల్ టికెట్ మరియు పరీక్ష కేంద్రానికి అవసరమయ్యే పెన్నులు, పెన్సిళ్లు ప్యాడ్ తదితర వస్తువులు రాత్రి సమకూర్చుకోవాలని కూడా ఆయన పేర్కొన్నారు.

# గ్యాస్ కొరతపై ఆందోళన అవసరం లేదు

**మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి**
**అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి**




మేడ్చల్ ( ప్రశ్న న్యూస్ ) మేడ్చల్ -- మల్కాజ్గిరి, రాష్ట్రంలో ఎల్‌పీజీ గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళానికి గురి కావాల్సిన అవసరం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గృహ వినియోగదారులకు అవసరమైనంత గ్యాస్ సరఫరా చేయడానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్రతో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌పీజీ గ్యాస్ సరఫరాలో ఎటువంటి కొరత లేదని, రాష్ట్రంలోని బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఎక్కడా నమోదు కాలేదని చెప్పారు. గ్యాస్ కొరతపై జరుగుతున్న అపోహల కారణంగా రోజువారీ బుకింగ్స్ 72 శాతం వరకు పెరిగాయని తెలిపారు. గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులు, విద్యాసంస్థలు, వృద్ధాశ్రమాలు, ప్రభుత్వ సంస్థలకు ప్రాధాన్యత క్రమంలో గ్యాస్ సరఫరా చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అపోహలను అడ్డుపెట్టుకుని గ్యాస్ నిల్వ చేయడం, అక్రమంగా దారి మళ్లించడం, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. జిల్లాలో 52 డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ద్వారా గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరుగుతుందని తెలిపారు. గ్యాస్ సరఫరాలో ఏవైనా సమస్యలు తలెత్తినపుడు జిల్లా కంట్రోల్ రూమ్ హెల్ప్‌లైన్ నంబర్ 040-29700820 ను సంప్రదించాలని జిల్లా యంత్రాంగం సూచించింది. అసత్య ప్రచారాలు నమ్మకుండా, వదంతులను పట్టించుకోకుండా ఉండాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అనుష్క పెళ్లిపై మళ్లీ ఊహాగానాలు

## ఈ ఏడాదే స్వీటీ పెళ్లి చేసుకుంటుందంటూ ప్రచారం..!



తెలుగు సినీ పరిశ్రమలో స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన అనుష్క శెట్టి పెళ్లి గురించి తాజాగా సోషల్ మీడియాలో పలు వార్తలు వైరల్ అవుతున్నాయి. ఎంతో మంది హీరోయిన్లు ఇండస్ట్రీకి వచ్చినా కూడా అనుష్కకు ఉన్న ప్రత్యేక స్థానం ఇప్పటికీ అలాగే కొనసాగుతోంది. తన నటన, వ్యక్తిత్వంతో ప్రేక్షకుల్లో అపారమైన అభిమానాన్ని సంపాదించిన ఈ ముద్దుగుమ్మ గురించి పెళ్లి వార్తలు గతంలో కూడా పలుమార్లు వినిపించిన సంగతి తెలిసిందే. అనుష్క తన సినీ ప్రయాణాన్ని సూపర్ సినిమాతో ప్రారంభించింది. ఆ తర్వాత తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగి టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. అనేక మంది స్టార్ హీరోల సరసన నటించి వరుస విజయాలను అందుకుంది. ఒక సమయంలో తెలుగు సినిమాల్లో ఏ సినిమా చూసినా అనుష్కనే హీరోయిన్‌గా కనిపించేది. తర్వాత కాలంలో ఆమె పాత్రలకు ప్రాధాన్యం ఉన్న సినిమాలను మాత్రమే ఎంపిక చేసుకుంటూ ముందుకు సాగింది. ముఖ్యంగా బాహుబలి: ది బిగినింగ్, బాహుబలి: ది కంక్లూజన్ చిత్రాల ద్వారా అనుష్క పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు పొందింది. ఈ సినిమాల విజయంతో ఆమె క్రేజ్ దేశవ్యాప్తంగా పెరిగింది. అయితే గత కొన్నేళ్లుగా అనుష్క సినిమాల సంఖ్య తగ్గించింది. ఏడాదికి ఒకటి లేదా రెండు సినిమాలు మాత్రమే చేస్తూ కెరీర్‌ను కొనసాగిస్తోంది. ఇదే సమయంలో ఆమె వ్యక్తిగత జీవితంపై కూడా తరచూ రూమర్స్ వినిపిస్తున్నాయి. గతంలో అనుష్క ఒక డాక్టర్‌ను పెళ్లి చేసుకోబోతుందనే వార్తలు వినిపించాయి. అలాగే ఒక స్టార్ హీరోతో ఆమె వివాహం జరగబోతుందనే ఊహాగానాలు కూడా వచ్చాయి. కానీ ఆ వార్తలన్నింటికీ ఎప్పుడూ అధికారిక ధృవీకరణ రాలేదు. ఇప్పుడు తాజాగా మరోసారి అనుష్క పెళ్లి గురించి వార్తలు వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఆమె వయసు 44 సంవత్సరాలు కాగా, కుటుంబ సభ్యుల ఒత్తిడి పెరగడంతో పెళ్లికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్ వినిపిస్తోంది. కుటుంబానికి దగ్గర బంధువైన ఒక వ్యాపారవేత్తతో ఆమె వివాహం జరగబోతుందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఇరు కుటుంబాల మధ్య అంగీకారం కూడా జరిగినట్లు, త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇటీవల కాలంలో అనుష్క సినిమాలకు కొంత దూరంగా ఉంటూ వ్యక్తిగత జీవితంపై ఎక్కువగా దృష్టి పెడుతున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో ఆమె కొత్త ప్రాజెక్టుల విషయంలో కూడా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకుంటోంది.

# విడాకుల తర్వాత హన్సిక తొలి పోస్ట్..

## కష్టాలలోను పాజిటివ్‌గా, ధైర్యంగా ఉండాలంటూ కామెంట్




టాలీవుడ్, కోలీవుడ్ ప్రేక్షకులను తన అందం, నటనతో అలరించిన ప్రముఖ నటి హన్సిక మోత్వాని వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వార్త నెట్టింట ఎంతగా వైరల్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సోహైల్ కతూరియాని ప్రేమించి పెళ్లి చేసుకున్న హన్సిక అతనికి విడాకులు ఇచ్చినట్టు జోరుగా ప్రచారం సాగింది. కొంతకాలంగా ఈ జంట మధ్య విభేదాలు ఉన్నాయని ప్రచారం జరుగుతుండగా, ముంబైలోని బాంద్రా కోర్టు వీరి విడాకులను ఖరారు చేసిందని కొన్ని మీడియా వర్గాల్లో వార్తలు వెలువడ్డాయి. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన మాత్రం వెలువడలేదు. అయితే తాజాగా హన్సిక తన సోషల్ మీడియాలో ఓ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టింది చర్ది కాలా ఆల్వేస్ అనే పంజాబీ కొటేషన్ షేర్ చేయగా, దాని అర్థం ఏంటంటే.. ఎలాంటి కష్టాలలో ఉన్నా కూడా పాజిటివ్‌గా, ధైర్యంగా ఉండాలని దీని అర్థం.అంటే తన జీవితంలో మరో కొత్త అధ్యాయం ప్రారంభించడానికి తాను సిద్ధంగా ఉన్నానని హన్సిక ఇన్‌డైరెక్ట్ కామెంట్ పెట్టి ఉంటుందని నెటిజన్స్ భావిసక్తున్నారు. ఇక హన్సిక మోత్వానీ, వ్యాపారవేత్త సోహైల్ కతూరియా 2022 డిసెంబర్ 4న రాజస్థాన్‌లోని జైపూర్‌లో అట్టహాసంగా జరగగా, ఈ పెళ్లి వేడుక ఎంతో గ్రాండ్‌గా జరిగి అప్పట్లో సోషల్ మీడియాలో కూడా పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. పెళ్లి తర్వాత కొంతకాలం వరకు ఈ జంట సంతోషంగా జీవిస్తున్నట్లు కనిపించింది. అయితే పెళ్లి అనంతరం కొన్ని నెలలకే వీరిద్దరి మధ్య విభేదాలు మొదలయ్యాయని సినీ వర్గాల్లో ప్రచారం జరిగింది. గత కొంతకాలంగా హన్సిక తన భర్తకు దూరంగా ఉంటూ తల్లితో కలిసి నివసిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అదే సమయంలో హన్సిక తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుంచి భర్తతో కలిసి ఉన్న పెళ్లి ఫోటోలను తొలగించడం కూడా ఈ పుకార్లకు మరింత బలం చేకూర్చింది. దీంతో ఈ జంట మధ్య సంబంధాలు సరిగా లేవని అభిమానులు భావించారు. హన్సిక వివాహం జరిగిన సమయంలో కూడా కొన్ని వివాదాలు చర్చనీయాంశమయ్యాయి. సోహైల్ కతూరియాకు ఇది రెండో వివాహం కాగా, అతని మొదటి భార్య హన్సికకు సన్నిహిత స్నేహితురాలు అన్న వార్తలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.ఈ ట్రోల్స్‌పై హన్సిక స్పందిస్తూ, సోహైల్ గతం తనకు తెలుసని , వారు విడిపోవడానికి తాను కారణం కాదని స్పష్టం చేశారు. అయితే హన్సిక, సోహైల్ కతూరియా విడిపోవడానికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా బయటకు రాలేదు. వ్యక్తిగత విభేదాల కారణంగానే ఈ జంట విడాకులు తీసుకున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

# రఫ్ఫాడించే ఆటకూలీ



అగ్ర హీరో రామ్‌చరణ్ నటిస్తున్న పానిండియా యాక్షన్ డ్రామా 'పెద్ది' నిర్మాణానంతర పనుల్లో బిజీగా ఉంది. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో, వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈచిత్రం ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న విషయం తెలిసిందే. ఎన్నో ప్రత్యేకతలతో ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రం తాజాగా మరో ప్రత్యేకతను కూడా సొంతం చేసుకున్నది. టాలీవుడ్‌లో అత్యాధునిక డాల్బీ ఫార్మాట్‌లో విడుదల కానున్న తొలి సినిమాగా 'పెద్ది' నిలువనుంది. రామ్‌చరణ్ రగ్గ్‌డ్ అవతార్‌ను డాల్బీ సినిమాస్ ఫార్మాట్‌లో చూడటం ప్రేక్షకులకు ఓ గొప్ప అనుభూతినిస్తుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో.. బ్యాట్ పట్టుకొని మైదానాన్ని రఫ్ఫాడించే ఆటకూలీగా రామ్‌చరణ్ దర్శనమిస్తున్నారు. ఉత్తరాంధ్ర నేపథ్యంతో సాగే ఈ పీరియడ్ యాక్షన్ డ్రామాలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, శివరాజ్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. జగపతిబాబు, బోమన్ ఇరానీ, దివ్యేందుశర్మ ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: ఆర్.రత్నవేలు, సంగీతం: ఏ.ఆర్.రెహమాన్, సహనిర్మాత: ఇషాన్ సక్సేనా, సమర్పణ: మైత్రీమూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్.

# అజ్ఞాత వీరుడి సాహసం



రణ్‌వీర్‌సింగ్ నటించిన 'ధురంధర్-2' చిత్రం కోసం దేశవ్యాప్తంగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ తొలిభాగం బాక్సాఫీస్ వద్ద రికార్డులను సృష్టించింది. ఈ నేపథ్యంలో 'ధురంధర్: ది రివేంజ్' సీక్వెల్‌పై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఈ నెల 19న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదలకానుంది. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌లో బీజీఎమ్‌గా ఉపయోగించిన 'ఆరి ఆరి' అనే పాటను టీ సిరీస్ యూట్యూబ్ ఛానల్‌లో అందుబాటులోకి తెచ్చారు. శశ్వత్ సచ్‌దేవ్ కంపోజ్ చేసిన ఈ గీతాన్ని నవతేజ్ సింగ్ రెహాల్, ఖాన్‌సాబ్, జాస్మిన్ సండ్లాస్, సుధీర్ యదువంశీ ఆలపించారు. ఈ పాట తాలూకు మ్యూజిక్ వీడియో విజువల్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి. దేశ సేవలో అజ్ఞాత వీరుల సాహసాలను ఆవిష్కరించే చిత్రమిదని, ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో రిలీజ్ చేస్తున్నామని మేకర్స్ తెలిపారు. ఆదిత్యధర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని జ్యోతి దేశ్‌పాండే, లోకేష్‌ధర్ నిర్మించారు.

# యుద్ధమనే వినాశనం మధ్య చిగురించే ప్రేమ



ప్రేమ తాలూకు భావోద్వేగాలను తెరపై ఆవిష్కరించడంలో దర్శకుడు హను రాఘవపూడిది అందెవేసిన చెయ్యి. తొలి సినిమా 'అందాల రాక్షసి' నుంచి 'సీతారామం' వరకూ ఆయన ప్రతి సినిమాలోనూ ప్రేమతో కూడిన బలమైన ఎమోషన్ ఉంటుంది. అగ్ర హీరో ప్రభాస్‌తో ఆయన తెరకెక్కిస్తున్న పానిండియా చిత్రం 'ఫౌజీ'లోనూ హీరోయిన్ పాత్ర కోణంలో అలాంటి ఎమోషనే ఉంటుందట. యుద్ధం అనే వినాశనం మధ్య చిగురించే సున్నితమైన ప్రేమను 'ఫౌజీ'లో హను రాఘవపూడి చూపించబోతున్నారు. ఓ సైనికుడి మనసులోని మమకారం, ప్రేమ కోసం తను చేసే పోరాటం 'ఫౌజీ'లో హైలైట్‌గా ఉంటుందని తెలిసింది. యుద్ధభూమిలో ఉండే ఉద్వేగం, ప్రేమలో ఉండే ప్రశాంతత.. ఈ రెండిటి మధ్య వైరుధ్యాన్ని అద్భుతంగా ఆవిష్కరించే సినిమా 'ఫౌజీ' అని, ఇది కేవలం యాక్షన్ సినిమా మాత్రమే కాదని, ఇదొక ఎపిక్ లవ్‌స్టోరీ అని చిత్రయూనిట్ చెబుతున్నది.

# అదే నా లైఫ్ యాంబిషన్



'అల్లు అర్జున్‌తో కలిసి నటించడం నా డ్రీమ్. ఆయనతో చిన్న రోల్ అయినా చేయడానికి నాకెలాంటి అభ్యంతరం లేదు' అంటున్నది ఢిల్లీ భామ రితికా నాయక్. 'అశోకవనంలో అర్జున కల్యాణం' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న ఈ వయ్యారి, 'మిరాయి'తో స్టార్ ఇమేజ్‌ని సొంతం చేసుకుంది. ప్రస్తుతం ఆనంద్ దేవరకొండ 'డ్యూయెట్'లోనూ, వరుణ్‌తేజ్ 'కొరియన్ కనకరాజు' చిత్రంలోనూ నటిస్తూ బిజీగా ఉన్నది రితికా నాయక్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'సినిమాల్లోకి రావాలని నేనెన్నడూ అనుకోలేదు. ఢిల్లీలోనే నా హయ్యర్ ఎడ్యుకేషన్ పూర్తయింది. ఏదైనా జాబ్ చూసుకుందాం అనుకున్నా. కానీ ఫ్రెండ్స్ బలవంతం పెట్టడంతో తప్పక 'ఢిల్లీ టైమ్స్ ఫ్రెష్ ఫేస్' 12 సీజన్‌లో పాల్గొన్నా. ఊహించని విధంగా ఆ కాంటెస్ట్‌లో విజేతగా నిలిచా. అక్కడ్నుంచి నా ఆలోచనా విధానమే మారిపోయింది. ఎవరు ఆడిషన్స్‌కి పిలిచినా వెళ్లేదాన్ని. చివరికి 'అశోకవనంలో అర్జున కల్యాణం'తో హీరోయిన్‌గా మారాను. తొలి సినిమాకే బెస్ట్ డెబ్యూగా సైమా అవార్డు రావడంతో చెప్పలేనంత ఆనందం అనిపించింది. ఇక 'మిరాయి' నిజంగా నా లైఫ్‌లో ఓ మిరాకిలే. ఈ సినిమా పుణ్యమా అని హిందీ ఆఫర్లు కూడా వస్తున్నాయి. ఏదేమైనా నా లైఫ్ యాంబిషన్ మాత్రం ఒకటే.. బన్నీతో కలిసి నటించాలి' అని అందం గా నవ్వేసింది రితికా నాయక్.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ లో ఏం జరుగుతుంది.

### మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకన్నపై విమర్శలు.

### డైరెక్టర్లను పట్టించుకునే దాఖలాలు కనబడలేదు.

### డైరెక్టర్ల బాధలు పట్టించుకునే నాధుల కరువైనారు.



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ల బాధలు అంతా ఇంతా కాదు వర్ణనాతీతం నియంత పోకడలతో ప్రజల్లో పరిపాలన చేస్తూ ఈ డైరెక్టర్లను పట్టించుకునే వారే కరువైనారు మరి ఈ విషయాలు శ్రీధర్ బాబుకు తెలియడం లేదా తెలిసి జరుగుతున్నాయా. ఎందుకిలా జరుగుతున్నాయో శ్రీధర్ బాబు కూడా దృష్టి పెట్టాలని డైరెక్టర్లు వాపోతున్నారు ఇకనుంచి అయినా వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఏం జరుగుతుందో వేసంగి పంట మార్కెట్లోకి వచ్చే ముందే ఇలాంటి విమర్శలు వినిపిస్తున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇకనుంచి అయినా ఇలాంటివి జరగకుండా వ్యవసాయ మార్కెట్ను మంచిగా నడిపించాలని అన్ని సౌకర్యాలు ప్రజలకు సమకూర్చాలని ఇంతవరకు ఒక మీటింగ్ కూడా పెట్టలేదని మరి మార్కెట్ కమిటీ చైర్మన్గా ఏం పదవి చేస్తున్నాడో ప్రజలకు అర్థం కావడం లేదు మంచి నాయకుడని మెచ్చి ఇచ్చిన శ్రీధర్ బాబుకు ఇలాంటి అవకతవకలు చేస్తున్నాడని ప్రజలు నుంచి రకరకాల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మార్కెట్ కమిటీకి డైరెక్టర్లు వెళితే వారిని మందలించడం లేదు మీరు ఎందుకు వస్తున్నారు? నేను లేనా ఇదేమి సమాధానం అండి ఒక చైర్మన్ మాట్లాడే మాటలేనా ఇవి. అయినా ఇకనుంచైనా దృష్టి పెట్టి ఈ మార్కెట్ కమిటీని సరైన గాడిలో పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా కామర్స్ కళాశాలలో మేనేజ్మెంట్ ఫస్ట్



తార్నాక(ప్రశ్న న్యూస్) ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ కళాశాల ఆధ్వర్యంలో బ్రిడ్జ్ క్రిగ్ పేరుతో మేనేజ్మెంట్ ఫెస్ట్ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులలోని వ్యాపార నైపుణ్యాలను, నాయకత్వ



లక్షణాలను వెలికితీయడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ వేడుకలో పలు మేనేజ్మెంట్ గేమ్స్, క్విజ్, విద్యార్థుల బిజినెస్ ప్లాన్ ప్రజెంటేషన్లు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈసీఐఎల్ ఎండీ అనీష్ కుమార్ శర్మ విచ్చేసి విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఫెస్ట్ విద్యార్థులకు కార్పొరేట్ ప్రపంచంలో ఎదురయ్యే సవాళ్లను అర్థం చేసుకోవడానికి మరియు వారిలో సృజనాత్మకతను పెంపొందించడానికి ఒక వేదికగా నిలుస్తుంది అన్నారు. కామర్స్ కళాశాల హెచ్.ఓ.డి ప్రొఫెసర్ జహంగీర్ మాట్లాడుతూ కళాశాలపై ఎలాంటి ఆర్థికభారం లేకుండా విద్యార్థులు కంపెనీల ఆర్థిక ప్రోత్సాహంతో కార్యక్రమాన్ని నిర్వహించడంపై విద్యార్థులను అభినందించారు. 15 సంవత్సరాల తర్వాత రెండో సారి ఈ ఫెస్ట్ నిర్వహిస్తున్నామని విజయవంతం అవ్వడంలో కళాశాల సిబ్బంది, విద్యార్థుల కృషి ఎంతో ఉంది అన్నారు. విద్యార్థులు తమ నైపుణ్యాలును ప్రదర్శించేందుకు ఇదొక మంచి అవకాశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ డిజిఎం భాస్కర్, పద్మావతి కన్స్ట్రక్షన్స్ ఎండి సుబ్బారావు, ఎంబీఏ కాలేజ్ డీన్, కో కన్వీనర్ ప్రొఫెసర్ శ్రీరాములు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శేఖర్, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కమతం శ్రీనివాస్, ప్రొఫెసర్లు వెంకటయ్య, విద్యాసాగర్ రావు, సమున్నత, స్మిత సాంబ్రాణి, ఒకాంబా ట్రెజరర్ డాక్టర్ మారం శ్రీనివాస్, స్టూడెంట్ కన్వీనర్స్ ఫయాజ్, జై తో పాటు ఎంబీఏ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారి సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ (ప్రశ్న న్యూస్) తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామివారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రభుత్వ విప్కు వేదాశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలంతా సుఖసంతోషాలతో, పాడిపంటలతో అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు సాగాలని ఏడుకొండల వెంకటేశ్వర స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.

## పదో తరగతి పరీక్షలకు సిద్ధం ఎంఈవో రమేశ్



ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో రేపటి నుంచి జరిగే పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ రమేష్ తెలిపారు. మండలంలో 542 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాస్తున్నారు. వీరికి నాలుగు కేంద్రాలు కేటాయించినట్టు చెప్పారు ధర్పల్లి లో 136 విద్యార్థులు, మోడల్ స్కూల్ 240 విద్యార్థులు దుబ్బాకలో 84 మంది విద్యార్థులు రామడుగు లో 82 మంది విద్యార్థులు, స్కూల్ యూనిఫామ్ లేకుండా వారికి నచ్చిన దుస్తులు వేసుకొని గంట ముందు పెన్నులు, పెన్సిళ్లు, ప్యాడ్లు, ముఖ్యంగా హాల్ టికెట్లు తీసుకొని గంట ముందే సెంటర్లలోకి రావాలనీ మండల విద్యాశాఖ అధికారి రమేష్ శుక్రవారం తెలిపారు.

### గ్రామంలో ఉన్న పాఠశాలకు మంచి పేరు రావాలంటే

## విద్యార్థి విద్యార్థినుల ప్రతిభ తోనే సాధ్యం



జనగామ(ప్రశ్న న్యూస్)జనగామ మండలం శామీర్ పేట గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల లో సాదం శ్రీరంగం జ్ఞాపకార్థం వారి కుమారులు సాదం మధుసూదన్ యాదవ్, సాధం చిన్న యాదవ్ పదవ తరగతి,విద్యార్థిని ,విద్యార్థులకు ఎగ్జామినేషన్ మెటీరియల్,అందించినటువంటి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విధార్ధి, విద్యార్థినిలు ఎస్ఎస్సి పరీక్షలో ప్రతిభ చూపుతూ మన గ్రామానికి వన్నె తెచ్చే విధంగా పలితాలు ఉండాలని అన్నారు.అదేవిధంగా భవిష్యత్తులో మంచి మార్కులు వచ్చిన మొదటి , రెండవ ,మూడవ ర్యాంక్ ల వారికి ఆర్థిక బహుమతులు కూడా అందిస్తామని అన్నారు. మరి ముఖ్యంగా జనగామ డివిజన్ లో మన గ్రామం నుండి మొదటి స్థానంలో వచ్చిన విద్యార్థికి ఇంటర్మీడియట్ చదువు కోసం ఆర్థిక సాయం అందిస్తామని కూడా తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడ కొండ కృష్ణ రెడ్డి, సీనియర్ నాయకులు బాల్నే సుధాకర్, బత్తుల లక్ష్మీనారాయణ, కంసాని భాస్కర్ రెడ్డి, పత్తి నరేందర్, తాండ్ర ప్రవీణ్,ఎం.ఎ సెల్ అధ్యక్షులు చాంద్ర నర్సింగరావు,బనుక వీరస్వామి, మేడుదుల రాజు,పాషా ,ఉపాధ్యాయులు నీరజ ,పద్మజ, స్పందన ,శారదమ్మ, వజ్రయ్య, శ్రీనివాసులు, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసును మూడు రోజుల్లో చేదించిన పోలీసులు



ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల సితాయిపేట గుడి తండాకు నివాసి జరుపుల కాంతామని అనే మహిళా మృతదేహం ఈనెల 11వ తేదీన బస్టాండ్ వెనుక ఓపెన్ ప్లాట్స్ వద్ద అనుమానస్పద స్థితిలో ఒక మహిళ శవం పడి ఉందని తెలిసిన వెంటనే పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా మహిళ శవం ఉందని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు గుండ్ల నడుకుడా నరసయ్యను అదుపులోకి తీసుకుని విచారించగా నైలాన్ తాడుతో మెడకు బిగించి హత్య చేసినట్టు ఒప్పుకున్నాడు అనంతరం నిందితుని న్యాయస్థానంలో హాజరపరచగా కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్ కు తరలించి నట్టు ధర్పల్లి సీఐ బిక్షపతి. ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

## అభివృద్దే ధ్యేయంగా పనిచెయండి

### ఆదర్శంగా నిలవండి

### అమీన్పూర్ సి ఐ నరేష్



అమీన్పూర్(ప్రశ్న న్యూస్) గ్రామ అభివృద్ధి కమిటీలు గ్రామాల అభివృద్ధి కి కృషి చేసి ఆదర్శంగా నిలవాలని అమీన్ పూర్ జ× నరేష్ పేర్కొన్నారు. బీరంగూడ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అదెల్లి రవీందర్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు అమీన్ పూర్ సి ఐ,ఎస్ ఐ లను కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా సి ఐ మాట్లాడుతూ కమిటీలు అభివృద్ధికి ప్రణాళికలు రచించి అన్నిరంగాలలో గ్రామాన్ని ముందుకు తీసుకువెళ్ళేవిదంగా సమిష్టి కృషితో పార్టీలకు అతీతంగా ప్రయత్నం చేయాలనీ సూచించారు. రవీందర్ నాయకత్వంలో కమిటీ అభివృద్ధి దిశగా పనిచేయాలని సూచించారు. శాశ్వత అభివృద్ధి ని సాధించే దిశగా కమిటీ ముందుకు వెళ్తుందని అభివృద్ధి విషయంలో ప్రతి ఒక్కరు సహకరించాలని బీరంగూడ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అదెల్లి రవీందర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అదెల్లి రవీందర్ తో పాటు ఉపాధక్షులు పిర్జపతి సత్యనారాయణ, నక్కల కిష్టయ్య, కార్యదర్శి బంటు రమేష్, దండు జ్ఞానేశ్వర్, కోశాధికారి బంటుశివ కార్యవర్గ సభ్యులు బంటు ప్రవీణ్,ఎడ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సరిపడా గ్యాస్ ఉంది -ప్రజలు చింతించవద్దు

### ఎల్.పీ.జీ గ్యాస్ సిలిండర్ల విషయంలో ఆందోళన వద్దు

### జిల్లా అవసరాలకు సరిపడా అందుబాటులో ఉన్నాయి

### పర్యవేక్షక కమిటీ సమావేశంలో కలెక్టర్ వెల్లడి

### అక్రమాలకు ఆస్కారం కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

### విద్యా సంస్థలు, ఆసుపత్రులకు ఇండెంట్ అందిన

### వెంటనే గ్యాస్ సరఫరా చేయాలి



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) వంట గ్యాస్ సిలిండర్ల విషయంలో ప్రజలు ఎవరు కూడా ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. జిల్లా అవసరాలకు సరిపడా నిల్వలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని, జిల్లాలో గ్యాస్ కొరత ఎంతమాత్రం లేదని స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పర్యవేక్షక కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో వంట గ్యాస్ డిమాండ్, సరఫరా తీరుతెన్నుల గురించి ఈ సమావేశంలో సమీక్షించారు. జిల్లాలో 5,81,769 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని, 33 గ్యాస్ ఏజెన్సీల ద్వారా సరఫరా జరుగుతోందని, శుక్రవారం నాటికి 10,850 సిలిండర్లు జిల్లాలో గృహావసరాల కోసం పంపిణీ నిమిత్తం అందుబాటులో ఉన్నాయని, వీటికి అదనంగా మరో 5,875 సిలిండర్లు జిల్లాకు రానున్నాయని పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి కలెక్టర్ దృష్టికి తెచ్చారు. సిలిండర్ బుక్ చేసిన వారికి మూడు నుంచి నాలుగు రోజుల వ్యవధిలో గృహావసరాల సిలిండర్లు పంపిణీ చేయబడుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎల్.పీ.జీ సిలిండర్ల పంపిణీని నిశితంగా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. ఎవరైనా కృత్రిమ కొరతను సృష్టించి, బ్లాక్ మార్కెట్లో గ్యాస్ సిలిండర్లను విక్రయిస్తే, నిత్యావసర సరకుల చట్టం, 1955 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే తనిఖీలను ముమ్మరం చేయించామని, ప్రస్తుత మార్చి నెలలో ఎన్ ఫోర్స్ మెంట్ బృందాలు ఆకస్మిక దాడులు జరిపిన సందర్భంగా వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న 156 డొమెస్టిక్ సిలిండర్లను వివిధ వ్యాపార, వాణిజ్య దుకాణాల నుండి స్వాధీనం చేసుకుని వాటి నిర్వాహకులపై కేసులు నమోదు చేశారని కలెక్టర్ వివరించారు. హోటళ్ళు, రెస్టారెంట్లలో కమర్షియల్ సిలిండర్ మాత్రమే ఉపయోగించాలని, డొమెస్టిక్ సిలిండర్లను వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు డీ.సీ.పీ బస్వారెడ్డి, ఇంచార్జి అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, ఎ.ఎస్.ఓ అరవింద్ రెడ్డి, డీ.టీ.ఓ ఉమామహేశ్వర్ రావు, డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు, డీ.డబ్ల్యూ.ఓ పద్మ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరస్వామి, ఆర్ సీ ఓ లు, గ్యాస్ కంపెనీల సేల్స్ ఆఫీసర్లు, ఎల్.పీ.జీ డీలర్లు పాల్గొన్నారు.

## అమీన్పూర్ సర్కిల్లో వాణిజ్య భవనాలపై ఫైర్ సేఫ్టీ ప్రత్యేక తనిఖీలు

### ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా 36 భవనాల పరిశీలన -- 16 భవనాలకు నోటీసులు





అమీన్పూర్ (ప్రశ్న న్యూస్)సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పరిధిలోని అమీన్పూర్ సర్కిల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "99 రోజుల యాక్షన్ ప్లాన్" కార్యక్రమంలో భాగంగా అగ్ని భద్రతపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. "ప్రిపరేటరీ వర్క్ - ఫైర్ సేఫ్టీ" కార్యక్రమం కింద అధికారులు ముమ్మరంగా పరిశీలనలు చేపట్టారు. డిప్యూటీ కమిషనర్ పర్యవేక్షణలో ఏసీపీ, టీపీబీవో, టౌన్ ప్లానింగ్ సిబ్బంది కలిసి ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని వాణిజ్య భవనాల్లో అగ్ని భద్రతా ప్రమాణాలు సక్రమంగా అమలవుతున్నాయా లేదా అన్న విషయాన్ని అధికారులు పరిశీలించారు. ఈ ప్రత్యేక డ్రైవ్లో భాగంగా మొత్తం 36 వాణిజ్య భవనాలను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తనిఖీలలో అగ్ని భద్రతా నిబంధనలు పాటించని 16 భవనాలను గుర్తించి, సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేశారు. భవనాల్లో అవసరమైన ఫైర్ సేఫ్టీ పరికరాలను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అగ్ని భద్రతా నిబంధనలను నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వంటి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ప్రజల భద్రత దృష్ట్యా ప్రతి వాణిజ్య భవనంలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు.ఈ సందర్భంగా అమీన్పూర్ సర్కిల్లోని ప్రముఖ వాణిజ్య సంస్థలైన ట్రెండ్స్, విజేత భవనాలను అధికారులు పరిశీలించారు. ట్రెండ్స్ భవనం సెల్లార్లో చెత్తాచెదారం పేరుకుపోయి ఉండటాన్ని గమనించిన అధికారులు, అగ్ని ప్రమాదాలకు అవకాశం ఉండటంతో వెంటనే వాటిని తొలగించాలని ఆదేశించారు. విజేత భవనం మేనేజర్ భద్రతా పరికరాల పనితీరును అధికారులకు ప్రదర్శించారు.ఈ యాక్షన్ ప్లాన్లో భాగంగా వాణిజ్య భవనాల యజమానులకు అగ్ని భద్రతపై అవగాహన కల్పించడం, సెల్లార్లలో ప్రమాదకర వస్తువులు నిల్వ చేయకుండా చూడటం, భవనాల్లో ఫైర్ సేఫ్టీ పరికరాల అమరిక మరియు వాటి పనితీరును నిరంతరం పర్యవేక్షించడం వంటి చర్యలు చేపట్టనున్నారు.ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ విధమైన తనిఖీలు అమీన్పూర్ సర్కిల్ పరిధిలో నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## పరీక్షా కేంద్రంలో విద్యార్థికి ప్రధమ చికిత్స అందించిన 108 సిబ్బంది



మేడ్చల్ ( ప్రశ్న న్యూస్ )మేడ్చల్ డివిజన్ పరిధిలోని స్ఫూర్తి కళాశాలలో ఒకేషనల్ పరీక్ష రాస్తుండగామనోహరాబాద్ మండలం తుపాకులపల్లి గ్రామానికి చెందిన బొల్లబోయిన రమేష్ యాదవ్ కూతురు స్పందన కండ్లు తిరిగి పడిపోయింది. కడుపునొప్పితో బాధపడుతుండగా అక్కడే ఉన్న కళాశాల సిబ్బంది 108 అంబులెన్స్ కు కాల్ చేశారు. సమాచారం అందుకున్న మేడ్చల్ 108 సిబ్బంది ఈఎంటి సీతారాం పైలెట్ కరుణాకర్ ఘటన స్థలానికి చేరుకొని ఈఆర్సీపీ డాక్టర్ జగదీష్ సూచనలు పాటిస్తూ విద్యార్థికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం విద్యార్థి క్షేమంగా పరీక్ష రాసింది సమయానికి వచ్చి కాపాడిన 108 సిబ్బందికి ఉపాధ్యాయులు స్పందన తండ్రి కృతజ్ఞతలు తెలిపారు.

## మార్కెట్‌లో గుమాస్తాల లెక్క తేలేనా.?

# కిరాయి డొంక కదిలేనా.?


- బోయిన్ పల్లి మార్కెట్ లో విజిలెన్స్ తనిఖీలు తర్వాత పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయా.?
- మార్కెటింగ్ డిపార్ట్మెంట్ జారీ చేసిన "175"లైసెన్స్ లో వాస్తవాలు వెలుగుచూసేనా.?
- మార్కెట్ అధికారుల నోటీసులు ఏం సాంకేతికంఇస్తున్నాయి
- లైసెన్స్ రెన్యువల్ జాబితా, కమీషన్ ఏజెంట్లు ఇచ్చే సమాచారంలో తేడా ఉంటుందా.?
- కొత్త సెక్రటరీ మనస్సులో నూతన ఆలోచనలు పురుడు పోసుకుంటున్నాయా.


"ఉగాది"కి నయా రూల్స్ అమల్లోకి వస్తాయా.?

మార్కెట్ ప్రక్షాళనలో పరిషాన్ అయ్యేది ఎవరు.? లాభం ఎవరికి



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) వ్యవసాయ రంగంలో కొత్త కొత్త ఆలోచనలతో అధికారులు అన్నదాతలకు అవగాహన కల్పిస్తూ,వారి సేవలు అందుబాటులోకి తీసుకువచ్చే కార్యక్రమాలు కోకొల్లలు.అయితే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ ఎప్పుడు వివాదాస్పదానికి కేంద్ర బిందువుగా నిలుస్తున్న విషయం అందరికి తెలిసిందే. అదిగాక మార్కెట్ అధికారులు దినం దినం యార్డ్ పరువు ప్రతిష్టలు దిగజార్చే విధంగా ఎవ్వరు వ్యవహరించిన ఉరుకునే ప్రసక్తే లేదని చర్చించుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం ?ఈ నేపథ్యంలో మార్కెట్ సెక్రటరీ ఈ.వేంకటేశం గడిచిన నాలుగు రోజుల క్రితం మార్కెట్ లో ఉన్న కమీషన్ ఏజెంట్లకు నోటీసులు జారీ చేశారు.మార్కెటింగ్ డిపార్ట్మెంట్ అధికారులు జారీ చేసిన "175 లైసెన్స్"దారులు వారి వద్ద విధులు నిర్వహిస్తున్న "గుమాస్తాల"వివరాలు మార్కెట్ కార్యాలయానికి వీలైనంత త్వరగా వివరాలు తెలియజేయాలని సూచించినట్లు సమాచారం.అసలు మార్కెట్ లో ఉన్నవి "174"అలాగే 2013 లో మరో"44"లైసెన్స్ జారీ చేసిన విషయం తెలిసిందే.మొత్తం కలిపి:218 లైసెన్స్ దారులు. అంతే గానీ లైసెన్స్ ముసుగులో అస్మదీయులు ఎవరైనా ఉన్నారా లేక ఇంకేమైనా ఇతరత్రా కారణాలు ఉన్నాయా అనే కోణంలో మార్కెట్ అధికారులు శోధిస్తునట్ల సమాచారం.? అలాగే గడిచిన కొన్ని రోజుల క్రితం మార్కెట్ విజిలెన్స్ అధికారులు తనిఖీలో కొన్ని నిజాలు వెలుగు చూసినట్లు సమాచారం ? ఈ నేపథ్యంలో యార్డ్ అధికారులు కమీషన్ ఏజెంట్లకు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది.అసలు ఏం జరుగుతుందో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు పలువురు.అర్థం గాని మరో విషయం ఏమిటంటే మార్కెట్ సెక్రటరీ జారీ చేసిన నోటిసులు అంతర్యం ఏమిటి ? ఒకవేళ అధికారికి నిజంగా గుమాస్తాల వివరాలు కావాలంటే మార్కెట్ కార్యాలయంలో ఉంటాయి. ఇలా అనుకుంటున్నారు ప్రతి ఏటా మార్కెట్ అధికారులు కమీషన్ ఏజెంట్లు లైసెన్స్ లు రెన్యూవల్ చేసేటప్పుడు వారి దుకాణంలో ఎంత మంది గుమాస్తాలు ఉన్నారో పూర్తి వివరాలు పేర్కొంటారు.అయితే ఈ మధ్యనే సంవత్సరం క్రితమే లైసెన్స్ లు రెన్యువల్ చేసిన విషయం విదితమే కానీ మార్కెట్ సెక్రటరీ నోటీసులు జారీ వెనుక ఏం ఆలోచన ఉందో ఎవ్వరికీ అర్థం కావట్లేదు. కానీప్రస్తుతం బోయిన్ పల్లి మార్కెట్ సెక్రటరీ అదుర్స్. ఎందుకంటే మూతపడిన బయో గ్యాస్ కేంద్రాన్ని అధికారులు,కమీషన్ ఏజెంట్లసమీక్ష సమావేశం నిర్వహించి,సమస్య చిన్నదే అని గ్రహించి చాలా సునాయాసంగా బయో గ్యాస్ కేంద్రాన్నిపునఃప్రారంభించారు.అలేగే ఈ మధ్య మార్కెట్ సిబ్బంది చేతి వాటం పై "ప్రజా ప్రశ్న న్యూస్"లో వచ్చిన కథనానికి స్పందించి కరెంట్ సేవ్ చేయడానికి తనవంతు కృషి చేస్తున్నారు.అలాగే మార్కెట్ అధికారులకు,సిబ్బందికి "సేవ్ నేషన్, సేవ్ పవర్"అంటూ సూచనలు చేసినట్లు సమాచారం.కానీ మరో విషయం ఏమిటంటే బోయిన్ పల్లి మార్కెట్ రాత్రి సమయంలో విద్యుత్ బాగా ఉపయోగం ఉంటుంది. కానీఅవసరానికి మించి వాడడం,నిర్లక్ష్యంతో వ్యవహారించడం సరికాదన్నారు.అలాగే మార్కెట్ యార్డ్ ఇంచార్జ్ తో సెక్రటరీ త్వరలో మౌళిక సదుపాయాల కల్పన కోసం ఉన్నతాధికారుల నుంచి అనుమతులు తీసుకుని వీలైనంత త్వరగా సమస్యలు పారద్రోలే విధంగా చర్యలు చేపట్టాలని "చిట్ చాట్"





చేశారు.ఏదేమైనా కొత్త సెక్రటరీ ఈ.వేంకటేష్ తో పాతసమస్యలు పాతరవేసే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.వేచి చూడాల్సిందే "గుమాస్తా"లవివరాలు వెల్లడైతే గానీ బోయిన్ పల్లి మార్కెట్ భవిష్యత్తు కార్యాచరణ ఏ విధంగా ఉంటుందో చూడాలి.అసలు గుట్టు రట్టైయ్యేనా: డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో కమీషన్ ఏజెంట్లకు గత నాలుగు రోజుల క్రితం నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే!ఈ ముసుగులో అసలు నకిలీ ఎవరని తెలిసిపోతుంది అని పలువురు వారి అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.కానీ కొంతమందికమీషన్ దారులు ఎం చేయాలో పాలుపోక సందిగ్ధంలో పడ్డారు.ఒకవేళకిరాయి రూపంలో వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్న వ్యక్తులను సైతం వారి ఖాతాలో జమ చేస్తే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఘాటైన హెచ్చరికలు జారీ అయ్యే అవకాశాలు లేకపోలేదు? ఒకవేళ మార్కెట్ అధికారులు తీసుకోబోయే నిర్ణయాలు పై మార్కెట్ భవిష్యత్తు ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.కానీ అధికారులు తీసుకునే నిర్ణయాలు కమీషన్ ఏజెంట్లకు సంతోషకరంగా ఉండడమే కాకుండా, మార్కెట్ ఖజానాకు భారీ ఫీజు రూపంలో జమ అవుతాయని అధికారులు విశ్వసిస్తున్నారు.

## తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్

### - 30 శాతం ఫిట్‌మెంట్ సహా కీలక డిమాండ్లు




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులు యాజమాన్యానికి సమ్మె నోటీసులు ఇచ్చారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనంలో చేయడంతో పాటు వివిధ డిమాండ్లపై కార్మికులు ఈ నోటీసు ఇచ్చారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెకు వెళతామని హెచ్చరించారు. సమ్మె తేదీపై 14 రోజుల తర్వాత నిర్ణయం తీసుకుంటామని ఆర్టీసీ జేఏసీ తెలిపింది. ఆర్టీసీ ఎండీ అందుబాటులో లేకపోవడంతో పేషీలో నోటీసులు ఇచ్చింది. లేబర్ కమిషనర్ కార్యాలయంలోనూ నోటీసులు ఇచ్చింది. 2021 వేతన సవరణ 30 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని ఆర్టీసీ జేఏసీ కోరింది. మహాలక్ష్మి పథకం కింద ప్రతి నెల రూ.350 కోట్లు కోత లేకుండా ఇవ్వాలని, పాత బకాయిలు రూ.2,500 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. ఆర్టీసీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేయాలని, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, ఉద్యోగులపై అధిక పనిభారం తగ్గించాలని జేఏసీ నేతలు డిమాండ్ చేశారు.

### - ఆర్టీసీ కార్మిక సంఘాల ప్రధాన డిమాండ్లు

- పూర్తిస్థాయిలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలి.
- ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న వేతన సవరణను వెంటనే అమలు చేయాలి.
- రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్, పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను రిలీజ్ చేయాలి.
- ఆర్టీసీని బలోపేతం చేసేందుకు కొత్త బస్సులను ప్రవేశపెట్టాలి. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి.

## ప్రయాణికులపై ఫ్యూయల్ ఛార్జ్ భారం

### - ఇండిగో కీలక నిర్ణయం




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ యుద్ధం ప్రభావం అన్ని రంగాలపై పడింది. పశ్చిమాసియా ఉద్రికతల కారణంగా విమాన ఇంధన ధరలు భారీగా పెరగడంతో ప్రయాణికులపై ఆ భారం పడుతోంది. ఇప్పటికే విమాన ఛార్జీలు పెరగగా, తాజాగా ఫ్యూయల్ ఛార్జీ పేరిట కొత్త ఛార్జీలను వసూలు చేస్తున్నాయి. ఇప్పటికే ఎయిరిండియా టిక్కెట్ ధరలపై సర్‌ఛార్జ్ వేస్తోంది. తాజాగా ఇండిగో ఫ్యూయల్ ఛార్జ్ వసూలు చేయాలని నిర్ణయించింది. ఇండిగో విమానయాన సంస్థ ఫ్యూయల్ సర్‌ఛార్జ్ పేరిట ఒక్కో టిక్కెట్‌పై రూ.425 నుంచి రూ.2,300 వరకు వసూలు చేయనుంది. రేపటి నుంచి ఈ ఛార్జీలు అమల్లోకి వస్తాయని తెలిపింది. ఫ్యూయల్ ఛార్జ్ వసూలు విషయానికి వస్తే, దేశీయ ప్రయాణ టిక్కెట్లపై రూ.425, మధ్యప్రాచ్యం వెళ్లే విమాన టిక్కెట్‌పై రూ.900, ఆగ్నేయాసియా, చైనా, పశ్చిమాసియాకు వెళ్లే విమానాల టిక్కెట్‌పై రూ.1,800, యూరప్ వెళ్లే విమానాల్లో ఒక్కో టిక్కెట్‌పై రూ.2,300 చొప్పున ఫ్యూయల్ ఛార్జీని ఇండిగో వసూలు చేయనుంది. విమానయాన సంస్థల నిర్వహణ వ్యయాల్లో 40 శాతం వరకు ఇంధనం వాటా ఉంటుంది. ఇప్పుడు అంతర్జాతీయంగా ఏటీఎఫ్ ధరలు పెరగడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణికులపై కొంత భారం మోపాల్సి వచ్చిందని ఇండిగో విమానయాన సంస్థ తన ప్రకటనలో తెలిపింది.

## డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్ల కనుసైగల్లోనే

# రేషన్ బియ్యం మాఫియా.?

**ఓఆర్ఆర్ చుట్టూ చీకటి వ్యాపారం, మామూళ్ల మాయలో అధికారులు**

**నిబంధనలు కాగితాలకే పరిమితం, అధికారులతోనే అవినీతి రాజ్యం**

**అవినీతి అధికారులపై చర్యలకు మంత్రి ఉత్తమ్ మౌనమెందుకు.?**

హైదరాబాద్(ప్రశ్న న్యూస్) తెలంగాణలో పేదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) పథకం ఇప్పుడు మాఫియా చేతుల్లో బందీ అయిందా అన్న అనుమానాలు తీవ్రంగా వ్యక్తమవుతున్నాయి. పేదలకు చేరాల్సిన రేషన్ బియ్యం మధ్యలోనే మాయం అవుతూ అక్రమ వ్యాపారంగా మారిపోతుండగా, దీనిపై బాధ్యత వహించాల్సిన జిల్లా సివిల్ సప్లై అధికారులు మాత్రం కనీసం స్పందించడంలేదు. అంటే అధికారుల కనుసైగల్లోనే ఈ అక్రమ దందా సాగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ చుట్టూ ఉన్న జిల్లాల్లో రేషన్ బియ్యం అక్రమ రవాణా బహిరంగంగానే జరుగుతున్నా అధికారులు కళ్లుమూసుకున్నట్టుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.ప్రత్యేకంగా రంగారెడ్డి జిల్లా, మల్కాజ్గిరి మేడ్చల్ జిల్లా, సిద్దిపేట్ జిల్లా, నార్కెట్పల్లి, గజ్వేల్ పరిధిలో రేషన్ బియ్యం చీకటి వ్యాపారం రోజురోజుకూ పెరుగుతూనే ఉందని సమాచారం. పౌర సరఫరాల శాఖకు పలు మార్లు ఫిర్యాదులు వెళ్లినా పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని బాధితులు పేర్కొంటున్నారు.ఇక ఈ వ్యవహారంలో కీలకంగా నిలుస్తున్నది జిల్లా సివిల్ సప్లై అధికారులకు రేషన్ బియ్యం అక్రమ దందా జరుగుతున్న పూర్తి సమాచారం ఉన్నప్పటికీ, దాడులు చేయకపోవడం, తనిఖీలు నిర్వహించకపోవడం, కేసులు నమోదు చేయకపోవడం వంటి విషయాలు ప్రజల్లో తీవ్ర అనుమానాలకు తావిస్తోంది. "ప్రతినెల మామూళ్లు అందుతున్నందుకే అధికారులు చర్యలు తీసుకోవడం లేదు" అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### పేదల బియ్యం, మాఫియాకు బంగారం..

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం లక్షలాది కుటుంబాలకు సబ్సిడీతో బియ్యం అందిస్తోంది. పేదల ఆహార భద్రత కోసం అమలు చేస్తున్న ఈ పథకం అమలు స్థాయిలో మాత్రం అనేక లోపాలతో నిండిపోయింది. రేషన్ షాపులకు చేరాల్సిన బియ్యం మధ్యలోనే మాయం అవుతోంది. కొంత భాగం డీలర్ల వద్దే మళ్లించబడుతుండగా, మరికొంత భాగం ట్రాన్స్పోర్ట్ దశలోనే మాఫియా చేతుల్లో పడుతోంది. ఈ బియ్యాన్ని పెద్ద మొత్తాల్లో కొనుగోలు చేసి, తరువాత ఇతర రాష్ట్రాలకు లేదా ప్రైవేట్ మార్కెట్లకు తరలించడం సాధారణంగా మారిపోయిందని స్థానికులు చెబుతున్నారు.అధికారికంగా పేదల కోసం పంపిణీ చేయాల్సిన బియ్యం బస్తాలు రాత్రి, తెల్లవారుజాము వేళల్లో ఆటోలు, చిన్న ట్రక్కులు, మినీ లారీల ద్వారా అక్రమంగా తరలిపోతున్నాయి. ఈ రవాణా ప్రధానంగా ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ ఉన్న మార్గాలను ఉపయోగించి జరుగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఓఆర్ఆర్ కు అనుసంధానంగా ఉన్న ప్రాంతాల నుండి ఇతర జిల్లాలకు లేదా రాష్ట్రాల సరిహద్దులకు సులభంగా చేరుకోవచ్చని మాఫియా ఉపయోగించుకుంటోంది.

### రంగారెడ్డి, మల్కాజ్గిరి మేడ్చల్ జిల్లాలతో పాటు..

స్థానిక అధికారుల సహకారంతో ప్రస్తుతం రేషన్ బియ్యం అక్రమ వ్యాపారానికి కేంద్రంగా మారాయని స్థానికులు పేర్కొంటున్నారు.ఈ ప్రాంతాల్లో రేషన్ షాపుల వద్దకు వచ్చే బియ్యాన్ని కొంతమంది మధ్యవర్తులు ముందుగానే కొనుగోలు చేస్తారు. తర్వాత అదే బియ్యాన్ని పెద్ద గిడ్డంగుల్లో నిల్వ చేసి, మళ్లీ మార్కెట్‌లో విక్రయిస్తారు.ఈ వ్యవహారంలో స్థానికంగా కొన్ని నెట్‌వర్క్‌లు పనిచేస్తున్నాయని తెలుస్తోంది. వీటిలో కొందరు ట్రాన్స్పోర్టర్లు, కొందరు గిడ్డంగి యజమానులు, మరికొందరు మధ్యవర్తులు ఉంటారని సమాచారం.ఇంత పెద్ద స్థాయిలో దందా జరుగుతున్నా జిల్లా సివిల్ సప్లై అధికారులు చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తి కలిగిస్తోంది.నార్కెట్ పల్లి , గజ్వేల్, చేగుంట, సిద్దిపేట పరిధిలో కూడా అదే పరిస్థితి ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇక్కడ రేషన్ బియ్యం సేకరించి భారీ స్థాయిలో నిల్వ చేసి, ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా తెల్లవారుజాము న రాత్రి వేళల్లో చిన్న వాహనాల ద్వారా రవాణా జరుగుతోందని చెబుతున్నారు.అధికారులకు సమాచారం ఇచ్చినా వారు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్లకు మాఫియాతో ముందుగానే సెటిల్మెంట్ జరిగిపోతుంది అందుకే ఎలాంటి దాడులు జరగవు అని స్థానికులు చెబుతున్నారు.

### ప్రతినెల మామూళ్లు, అధికారులు మౌనం.?

రేషన్ బియ్యం అక్రమ వ్యాపారానికి ప్రధాన కారణం అధికారుల నిర్లక్ష్యమా.? లేక మామూళ్ల వ్యవస్థనా.? అనే ప్రశ్న ఇప్పుడు ప్రజల్లో తీవ్రంగా వినిపిస్తోంది.ప్రతినెల మాఫియా నుండి భారీ మొత్తంలో మామూళ్లు తీసుకుంటున్నారనే ఆరోపణలు జిల్లా సివిల్ సప్లై అధికారులపై ఉన్నాయి. ఈ మామూళ్ల వల్లే ఎలాంటి తనిఖీలు జరగడం లేదని, దాడులు కూడా ముందుగానే సమాచారం ఇచ్చి తప్పించుకునేలా చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.కొన్ని సందర్భాల్లో దాడులు జరిగినా చిన్నచిన్న కేసులు నమోదు చేసి విషయం అక్కడితో ముగించేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.ప్రజలు, సామాజిక కార్యకర్తలు, కొందరు జర్నలిస్టులు కూడా ఈ అక్రమ దందాపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినట్లు తెలుస్తోంది.అయిన చర్యలు తీసుకోవడంలో సివిల్ సప్లై అధికారులు, ఎమ్మార్వోలు తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందని విమర్శలు వస్తున్నాయి.

పత్రికల్లో కథనాలు వచ్చినా అధికారులు [illegible]




## మంత్రి స్పందన ఎక్కడ.?



అక్రమ రేషన్ బియ్యం వ్యవహారంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందనపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలోరేషన్ బియ్యం మాఫియా పెరుగుతున్న నేపథ్యంలో మంత్రి స్థాయిలో కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు భావిస్తున్నారు. కానీ మంత్రి ఉత్తమ్ దీనిపై ఏ రోజు కఠినంగా వ్యవహరించలేదని కఠిన నియమనిబంధనలు జారీ చేయలేదని అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మంత్రిజిల్లా అధికారులపై విచారణ జరిపి, అక్రమ వ్యాపారంపై స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిర్లక్ష్యం తెలంగాణ వ్యాప్తంగాప్రజా పంపిణీ వ్యవస్థకు ముప్పు కలిగిస్తుందనిపేదలకు చేరాల్సిన బియ్యం మాఫియా చేతుల్లోకి వెళ్లడం వల్ల ప్రజా పంపిణీ వ్యవస్థకు తీవ్ర ముప్పు ఏర్పడుతోంది.ఇది కొనసాగితే పేదలకు అందాల్సిన ఆహార భద్రతే ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల విశ్వసనీయత కూడా దెబ్బతింటుందని హెచ్చరిస్తున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588